# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు



2లో

కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 15, మార్చి 2026 16 పేజీలు

## అంజన్న ఆశీర్వాద యాత్రలో

# తేనెటీగల దాడి

### కేంద్రమంత్రి బండి సంజయ్ కి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు



రామడుగు, ప్రభాతవార్త : అంజన్న ఆశీర్వాద యాత్ర పేరుతో కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి కొండగట్టు అంజన్న సన్నిధికి పాదయాత్ర శనివారం ఉదయం ఏడు గంటలకు మహాశక్తి ఆలయంలో పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ గెలిచిన సందర్భంగా కార్పొరేటర్లతో కలిసిపాదయాత్ర ప్రారంభించారు. కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి వెంట రామడుగు మండలం వెలిచాల క్రాస్ రోడ్ వద్ద గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు పాలకవర్గ సభ్యులతో కలిసి,వెదిర (రామడుగు)క్రాస్ రోడ్ వద్ద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో బండి సంజయ్ కి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.

2లో




## గ్యాస్ కోసం సామాన్యుడి అగ్ని పరీక్ష !

దారి మళ్లుతున్న సిలిండర్లు..

నిలువు దోపిడీ చేస్తున్న అక్రమార్కులు

స్పందించని యంత్రాంగం..

కకావికలమవుతున్న గృహ వినియోగదారులు

2లో

పెద్దపల్లి, ప్రభాతవార్త: అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, ఇరాన్ఇజ్రాయిల్ మధ్య యుద్ధం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ కొరత తీవ్ర రూపం దాల్చుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో సామాన్యులకు అందాల్సిన గృహ వినియోగ సిలిండర్లు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తున్నాయి. గ్యాస్ సరఫరాలో పారదర్శకత లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దోచుకుంటున్న దళారులు... గ్యాస్ కోసం ప్రజలు పడుతున్న ఆవేదనను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. గృహ వినియోగ సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ, ఒక్కో సిలిండర్‌ను రూ. 2000 నుండి రూ. 2200 వరకు విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు.



2లో

అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న గ్రామ అధికారి ఎవరు..?

తప్పును కప్పి పుచ్చుకునేందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు..?

# అక్రమ రిజిస్ట్రేషన్లు..?

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని గ్రామాలలో ఓ అధికారి పనితీరు ప్రజలందరి మధ్య చర్చకు దారి తీస్తుంది. గ్రామంలో పనిచేసే అధికారి అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేని భూమికి ఇంటి నెంబర్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసి అందిన కాడికి దండుకున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. చేసిన తప్పు ఎవరికి తెలియదని గుట్టు చప్పుడు కాకుండా పని జరిగిపోయిందని అనుకున్నప్పటికీ అనుకోని అవంతరాలతో చేసిన తప్పు ఏదో విధంగా బయటకు రావడంతో ఏం చేయాలో తోచక తప్పును కప్పి పుచ్చుకు నేందుకు నానాయాతలు పడుతున్నట్టు తెలుస్తుంది.

## కబ్జా కోరల్లో కుంట



పదేళ్లుగా కుమ్మరి కుంటలో పాగా వేసిన అక్రమణదారులు

జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో అక్రమ పర్వం

విలువవైన స్థలం కావడంతో కుంటను విముక్తి చేయాలంటున్నా స్థానికులు..

ఆయకట్టు పొలాలకు నీరందని దుస్థితి

2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ఆయకట్టుకు నీరందించే కుంట పైనే కబ్జాదారుల కన్ను పడింది. పదేళ్లుగా కుంటలో బాగా వేసిన అక్రమ దారులు స్థలాన్ని దర్జాగా కబ్జా చేసుకుని పంటల సాగు సాగిస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న ఈ కుంటను దర్జాగా కబ్జా చేసుకోవడంతో ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతు న్నారు. విలువైన స్థలం కావడంతో ఆక్రమణదారుల కబ్జాపర్వం రోజు రోజుకు పెరిగిపోతుంది.

## అంజన్న ఆశీర్వాద యాత్రలో తేనెటీగల దాడి

**పలువురు కార్యకర్తలకు గాయాలు**

**కేంద్రమంత్రి బండి సంజయ్ కి వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు**

**రామడుగు, ప్రభాతవార్త :** అంజన్న ఆశీర్వాద యాత్ర పేరుతో కరీంనగర్ ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి కొండగట్టు అంజన్న సన్నిధికి పాదయాత్ర శనివారం ఉదయం ఏడు గంటలకు మహాశక్తి ఆలయంలో పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీ గెలిచిన సందర్భంగా కార్పొరేటర్లతో కలిసిపాదయాత్ర ప్రారంభించారు. కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి వెంట రామడుగు మండలం వెలిచాల క్రాస్ రోడ్ వద్ద గ్రామ సర్పంచ్ వీర్ల నర్సింగరావు పాలకవర్గ సభ్యులతో కలిసి,వెదిర (రామడుగు)క్రాస్ రోడ్ వద్ద మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో బండి సంజయ్ కి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. దేశరాజుపల్లి గ్రామ బస్టాప్ వద్ద బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఉప్పు రామకృష్ణ ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతిలో బండికి ఘనంగా స్వాగతం పలికి నుదుట తిలకం దిద్ది పూలమాల తో స్వాగతం పలికారు. మహిళలు కోలాటం ఆడుతూ నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ప్రధాన రహదారి వెంట సుమారు మూడు కిలోమీటర్ల వరకు పాదయాత్ర కొనసాగింది. రామడుగు మండలం వెదిర గ్రామ శివారులోని గణేష్ నగర్ ప్రాంతంలో డ్రోన్ కెమెరా పైన చిత్రీకరించేందుకు పైకి ఎగురుతున్న సమయంలో ఓ చెట్టుకు తాకడంతో చెట్టుకు ఉన్న తేనె తుట్టె కంటి తీగలు కదిలి పాదయాత్ర చేస్తున్న 4గురు బిజెపి కార్యకర్తలపై దాడి చేయడంతో వారిని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సమయంలో బండి సంజయ్ వెంటనే వెంట ఉన్న సిబ్బంది చాకచక్యంతో వ్యవహరించడంతో బండి సంజయ్ కుమార్ కు ప్రమాదం తప్పింది మధ్యాహ్నం మంత్రికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాదయాత్ర చేస్తుండగా వెదిర క్రాస్ రోడ్ క్రాస్ రోడ్డు, వెదిర బస్ స్టాప్ వద్ద బండి సంజయ్ అలసిపోవడంతో కాస్త విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం మళ్లీ పాదయాత్ర చేస్తుండగా మరింత అలసిపోవడంతో గంగాధర కు చేరుకునే సమయంలో వైద్యులు వచ్చి పరీక్షలు నిర్వహించారు. మొత్తానికి అంజన్న ఆశీర్వాద యాత్రలో కరీంనగర్ నగర కార్పొరేటర్గా గెలుపొందిన కార్పొరేటర్లు జిల్లా మండల గ్రామ శాఖల అధ్యక్షులు కార్యకర్తలు అంజన్న జెండాలు చేతపట్టి కదం కదం కలుపుతూ పాదయాత్రలో ముందుకు సాగారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మోడీ రవీందర్ ఉప్పు రామకృష్ణ ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్ విద్యాసాగర్ రామ్ లక్ష్మణ్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్యాస్ కోసం సామాన్యుడి అగ్ని పరీక్ష !

**దారి మళ్లుతున్న సిలిండర్లు..**

**నిలువు దోపిడీ చేస్తున్న అక్రమార్కులు**

**స్పందించని యంత్రాంగం..**

**కకావికలమవుతున్న గృహ వినియోగదారులు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, ఇరాన్‌ఇజ్రాయిల్ మధ్య యుద్ధం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ కొరత తీవ్ర రూపం దాల్చుతోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో సామాన్యులకు అందాల్సిన గృహ వినియోగ సిలిండర్లు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తున్నాయి. గ్యాస్ సరఫరాలో పారదర్శకత లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పెద్దపల్లి జిల్లా కేంద్రంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోచుకుంటున్న దళారులు... గ్యాస్ కోసం ప్రజలు పడుతున్న ఆవేదనను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. గృహ వినియోగ సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ, ఒక్కో సిలిండర్‌ను రూ. 2000 నుండి రూ. 2200 వరకు విక్రయిస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. అదేవిధంగా, బ్లాక్ మార్కెట్‌లో కమర్షియల్ సిలిండర్ ధర రూ. 5000 నుండి రూ. 6000 వరకు పలుకుతోంది. మూతపడుతున్న ఉపాధి కేంద్రాలు... గ్యాస్ ధరలు ఆకాశాన్ని తాకడం, సరఫరా లేకపోవడంతో చిన్న తరహా వ్యాపారులు రోడ్డున పడుతున్నారు. టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్లు, గప్‌చుప్ సెంటర్ల నిర్వాహకులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. చేసేదేమీ లేక అధిక ధరలకు గ్యాస్ కొనుగోలు చేస్తున్న కొందరు, ఆర్థిక భారం భరించలేక కట్టెల పొయ్యి వైపు మొగ్గు చూపుతున్నారు. కట్టెల వ్యాపారులు సైతం క్వింటాలుకు రూ. 500 నుండి రూ. 800 వరకు వసూలు చేయడం గమనార్హం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉపాధి కోల్పోయి వీధిన పడే అవకాశం ఉందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. ఆచరణకు నోచుకోని ప్రకటనలు... ప్రభుత్వం గ్యాస్ కొరత లేకుండా చూస్తామని గొప్పలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. ఆన్‌లైన్ బుకింగ్ సదుపాయం నిలిచిపోవడం, ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు పనిచేయక పోవడంతో గృహ వినియోగదారులు గ్యాస్ కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. డొమెస్టిక్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు మళ్లిస్తున్నా, అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తు న్నారనే ఆరోపణ లు వినిపిస్తున్నాయి. ప్రజల ఫిర్యాదులను స్వీకరిం చడానికి, గ్యాస్ సరఫరా సమాచారం కోసం వెంటనే జిల్లా స్థాయి టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేయాలని, గృహ వినియోగ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ బుకింగ్ స్థానంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ సరఫరా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, గ్యాస్ కొరతను నివారించి సామాన్యులకు ఊరట కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

**13,122 మంది విద్యార్థులు హాజరు**

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయనీ జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి రోజు జరిగిన ప్రథమ భాష (తెలుగు/ఉర్దూ) పరీక్షకు,జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. జిల్లా విద్యాశాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఏడాది పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను కల్పించారు. రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 13,137 మంది విద్యార్థులకు గాను 13,122 మంది హాజరయ్యారు.15 మంది మాత్రమే పరీక్షకు గైర్హాజరయ్యారు. ప్రైవేట్ విద్యార్థులు ముగ్గురికి గాను ముగ్గురు హాజరై 100 శాతం హాజరు నమోదు చేశారు. పరీక్షల్లో కాపీయింగ్ వంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు ప్రత్యేక తనిఖీ బృందాలు 24 కేంద్రాలను సందర్శించాయి.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 36 పరీక్షా కేంద్రాలను ఉన్నతాధికారులు స్వయంగా పర్యవేక్షించారు. తొలిరోజు పరీక్ష విజయవంతంగా ముగిసిందని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), జిల్లా విద్యాశాఖాధికారి అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. జరగబోయే పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని ఆమె స్పష్టం చేశారు.

## పకడ్బందీగా పదవతరగతి పరీక్షల నిర్వహణ

**అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. శనివారం మొదటిరోజు కరీంనగర్లో ఓల్డ్ హై స్కూల్, ధన్గర్ వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్రశాలలు మరుగుదొడ్లు తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.





## కబ్జా కోరల్లో కుంట

**పదేళ్లుగా కుమ్మరి కుంటలో పాగా వేసిన అక్రమణదారులు**

**జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో అక్రమ పర్వం**

**విలువవైన స్థలం కావడంతో కుంటను విముక్తి చేయాలంటున్నా స్థానికులు.. ఆయకట్టు పొలాలకు నీరందని దుస్థితి**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఆయకట్టుకు నీరందించే కుంట పైనే కబ్జాదారుల కన్ను పడింది. పదేళ్లుగా కుంటలో బాగా వేసిన అక్రమ దారులు స్థలాన్ని దర్జాగా కబ్జా చేసుకుని పంటల సాగు సాగిస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న ఈ కుంటను దర్జాగా కబ్జా చేసుకోవడంతో ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. విలువైన స్థలం కావడంతో ఆక్రమణదారుల కబ్జాపర్వం రోజు రోజుకు పెరిగిపోతుంది. అక్రమణదారులతో కుంట కాస్త ఆనవాలు కోల్పోయింది. కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన 416, 417 సర్వే నెంబర్ కుమ్మరి కుంట ఉన్నది. ఈ కుంట దాదాపు 20 నుండి 30 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, ఆయకట్టు యాభై ఎకరాలు ఉంది. కుంట కింద ఆయకట్టు రైతులు వరి పంటను సాగు చేసేవారు. కాలక్రమమైన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి కూత వేట దూరంలో ఉండడంతో ఈ ప్రాంతంలో స్థలానికి భలే గిరాకీ ఉండడంతో కబ్జాదారులు కుంటలో పాగవేశారు. కుంటాకు ఉన్న మత్తడిని వరకు వరి పంట సాగు చేయగా, కుంటలోనే వరికుప్పలు, పశువుల పాకలను ఏర్పాటు చేసుకొని కుంటను పూర్తిగా ఆక్రమించుకున్నారు. దీంతో ఆయకట్టు కింద ఉన్న భూములు పంటలు సాగు చేస్తున్నారు. ఈ కుంటలోకి ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి నీళ్లు వచ్చే కాల్వ ను సైతం కొంతమంది కబ్జా చేశారు. కబ్జాకు గురైన కాల్వ భూమిని ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే చేయించి, చుట్టుపక్కల హద్దులు ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా విలువైన భూమి కావడంతో కుమ్మరి కుంటను సైతం సర్వే చేయించి అక్రమార్కుల చేర నుండి కుంటను విముక్తి చేయాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

## గ్రామాలలో ఆక్రమ రిజిస్ట్రేషన్లు..?

**అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న గ్రామ అధికారి ఎవరు..?**

**తప్పును కప్పి పుచ్చుకునేందుకు చాప కింద నీరులా ప్రయత్నాల..?**

**బీర్ పూర్ ప్రభాత వార్త :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని గ్రామాలలో ఓ అధికారి పనితీరు ప్రజలందరి మధ్య చర్చకు దారి తీస్తుంది. గ్రామంలో పనిచేసే అధికారి అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేని భూమికి ఇంటి నెంబర్ ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసి అందిన కాడికి దండుకున్నారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. చేసిన తప్పు ఎవరికి తెలియదని గుట్టు చప్పుడు కాకుండా పని జరిగిపోయిందని అనుకున్నప్పటికీ అనుకోని అవంతరాలతో చేసిన తప్పు ఏదో విధంగా బయటకు రావడంతో ఏం చేయాలో తోచక తప్పును కప్పి పుచ్చుకునేందుకు నానాయాతలు పడుతున్నట్టు తెలుస్తుంది. గతంలోనూ ఆ అధికారిపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ మేమో చార్జి సీట్లతో ఎంక్వయిరీల తో సరిపెట్టారని అయినా అతని తీరు మారలేదని కొందరి అండదండలతో ఎలాంటి సమస్య లేకుండా తప్పు మీద తప్పు ఇప్పటికి చేస్తూ పోతున్నట్టు తెలుస్తుంది.మేకపోతు గాంబీర్యంలా కనిపిస్తూ ఏ తప్పు చేయనట్టు బయటికి బిందాస్ గా కనిపిస్తున్న ఎంత పెద్ద తప్పు చేశాడు అనేది ఆ అధికారికి మాత్రమే తెలుసు అని ఇక ఆ అధికారి పెద్ద సమస్యలు చిక్కుకున్నట్టే అని వినికిడి. ఇంత జరిగిన ఆ అధికారి తీరు మారకపోవడం ఇక్కడ కాకుండా ఇంకోచోట డ్యూటీ చేసుకుంటా అనే విధంగా ఉందని తెలుస్తుంది. ఈ విషయం గురించి మండల అధికారులకు తెలిసిందా లేదా ..? ఏది ఏమైనా ప్రజలలో జరుగుతున్న చర్చలలో నిజం ఎంత.? ఆ గ్రామంలో జరిగిన తప్పిదం నిజంగా జరిగిందా లేదా అసలు ఏ గ్రామంలో తప్పిదం జరిగింది. ఏం జరిగింది అనే విషయాన్ని మండల అధికారుల ద్వారా తెలిసినప్పుడే అసలు నిజానిజాలు ప్రజలకు తెలిసేది .మండలం లో గ్రామాలలో కూడా దొంగ రిజిస్ట్రేషన్లు జరుగుతాయా అని ప్రజలలో పలు అనుమానాలు నెలకొన్నాయి. ప్రజలలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత అధికారుల పైన ఉంది.

# మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

-తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిపెల్లి రవీందర్, ఎం.డి. ఖాజా

-ఎమ్మెల్యేకు వినతిపత్రం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు నేతలు శనివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుకు వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ నిధుల ద్వారానే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందని, దీనిని రద్దు చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిపెల్లి రవీందర్, ఎం.డి. ఖాజా డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు



చెల్లించాలని, 2వ పి.ఆర్.సి అమలు చేయాలని కోరారు. బిల్ కలెక్టర్లకు, కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని, బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. సర్పంచుల వేధింపుల నుండి కార్మికులకు రక్షణ కల్పించాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇరుగురాల లచ్చయ్య, రెడ్డిమల్ల నగేష్, జంగపల్లి నరేష్, తీట్ల శ్రీనివాస్, నాయకులు దేవయ్య, ప్రేమ్ కుమార్, చిరంజీవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రతి కుటుంబం సొంతిళ్లు కట్టుకోవాలనే కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మండలంలోని కాట్రపల్లి, శాలపల్లి - ఇందిరానగర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత ఇందిరమ్మ ఇల్లు ఏప్రిల్ నెలలో ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రణవ్ బాబును సన్మానించారు. తిరిగి ఆయన



లబ్ధిదారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాలపల్లి - ఇందిరా నగర్ సర్పంచ్ కోడిగూటి ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ మ్యాడద విద్య సాగర్ రెడ్డి, వార్డు సభ్యులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# రైతుపై అడవి పందులు దాడి

## -తీవ్ర గాయాలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



రైతుపై అడవి పందులు దాడి చేసి తీవ్ర గాయాలు చేసిన ఘటన చోటు చేసుకుంది. తంగళ్ళపల్లి మండలంలోని గండి లచ్చపేట గ్రామానికి చెందిన పొట్టోల్ల శ్రీనివాస్ అనే రైతు పై అడవి పందులు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన పొట్టోల్ల శ్రీనివాస్ రోజు వారిగానే శనివారం ఉదయం పొలానికి వెళ్ళగా పొలం వద్ద అడివి పందులు దాడి చేశాయి. ఈ దాడిలో శ్రీనివాస్ కు గాయాలు అయి,ప్రాణాలతో బయట పడ్డాడు. అడవి పందుల దాడితో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అడవి జంతువుల దాడుల నుంచి రైతులను రక్షి ంచేందుకు అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు,గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అంకుసాపూర్‌లో పిచ్చి కుక్క దాడి

## -ఐదుగురిని కరిచిన కుక్క

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:





తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలోపిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ ఐదుగురి పై దాడి చేసింది. పిచ్చికుక్క కరిచిన వారిలో ఇద్దరు చిన్న పిల్లలు,ఇద్దరు యువకులు,మహిళ ఉన్నారు. పిచ్చి కుక్క దాడితో గ్రామంలో ప్రజలకు భయం నెలకొంది. ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కుక్క కాటుకు గురైన బాధితులను స్థానిక ఏరియా హాస్పిటల్ తరలించి చికిత్స అందిస్తున్నారు. గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా సంచరిస్తుండటంతో బయటకు వెళ్లడానికి ప్రజలు జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో తిరుగుతున్న పిచ్చి కుక్కలను పట్టుకుని ప్రజలకు భద్రత కల్పించాలని గ్రామస్తులు కోరారు.

## రాంచందర్ రావ్ మృతి పట్ల మాజీ మంత్రి రాజేశం గౌడ్ నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో ప్రజాసేవకు అంకితమైన నాయకుడు, నాగునూర్ మాజీ సర్పంచ్ చిట్నేని రామ్ చందర్ రావు ఇటీవలే నాడు .స్వర్గస్తుల య్యారు అనే వార్త తెలియగా మాజీ సీనియర్ మంత్రి వర్యులు. గోడిశెల రాజేశం గౌడ్ వారి ఇరువురి చెలిమిని గుర్తు చేస్తూ..ఆయన సుమారు 20 సంవత్సరాల పాటు నాగునూర్, లచక్కపేట, రంగపేట ఉమ్మడి గ్రామాలకు సర్పంచ్‌గా సేవలందించి ప్రజల అభిమానం పొందారు. అదేవిధంగా రంగపేట సింగిల్ విండో చైర్మన్‌గా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ వైస్ చైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించరు ఉమ్మడి కరీంనగర్ ప్రజలకు విశేష సేవలందించారు. అని గుర్తు చేస్తూ వారి మరణం పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల పట్టణ అధ్యక్షులుగా ఫాలోజి సత్యం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల పట్టణ అధ్యక్షులుగా పాలోజి సత్యం ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగల రవీందర్ రెడ్డి గారికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి కి జిల్లా ఉద్యమకారులకు నియోజకవర్గ ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**చందుర్తి ప్రభాతవార్త:** చందుర్తి మండలం లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి, శనివారం నుండి పరీక్షలు ప్రారంభంకాగా ఈ పరీక్షలకు మండలంలోని వివిధ పాఠశాలలకు, కస్తూర్బా పాఠశాల చెందిన 224 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు, ఉదయం 9 30 గంటల నుండి పరీక్షలు ప్రారంభం కాగా ఎనిమిది గంటలకే పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకున్నారు, పరీక్షల చీఫ్ సూపరిడెంట్ సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణ జరిగింది, పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## మానవత్వానికి నిదర్శనం..

# పేద ఆడబిడ్డ పెళ్లికి సహాయం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి సహాయం చేస్తూ ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు మానవత్వాన్ని చాటింది. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్‌కు చెందిన బాలసాని రజిత కరుణాకర్ దంపతుల కుమార్తె ప్రత్యూష వివాహానికి ట్రస్టు ఆధ్వర్యంలో సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ పెళ్లికూతురు ప్రత్యూషకు పెళ్లి చీరతో పాటు బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి సహాయం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడ్ల వెంకటేష్, బైరగోని ప్రభాకర్, వేముల అనీల్, సేపూరి రవీందర్, ఆనపురం సతీష్, ఆనపురం శ్రీనివాస్, సామల మల్లేశం, వేముల కిరణ్, ఆనపురం రమేష్, మంద శ్రీనివాస్, పోచంపల్లి సుజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొలనూరు పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు నిధులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం రూ. 20 లక్షల నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరబోయిన తిరుపతి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొలనూరు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకం ద్వార రూ. 20 లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు. పంచాయతీ భవన నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి లో భాగంగా మహిళా సంఘ భవన నిర్మాణం కోసం రూ. 10 లక్షలు, రామన్నపేట కొలనూరు గ్రామాల మధ్య కల్వర్టు నిర్మాణం కోసం రూ. 2.66 కోట్లు మంజూరు చేయగా, ప్రభుత్వ పాఠశాల కు రూ. 18 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కొలనూరు ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తిరుపతి యాదవ్ అన్నారు.

## ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్ల పంపిణీ

**రామగిరి ప్రభాతవార్త** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్లను పంపిణీ చేస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం కమాన్‌పూర్ మండలంలోని కమాన్‌పూర్, గుండారం, రొంపికుంట గ్రామాలలో ముస్లిం సోదరులకు ప్రభుత్వ తరఫున రంజాన్ తోఫా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన కాలమని తెలిపారు. ఈ నెలలో ఉపవాసాలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS

CHANGE OF NAME

★ నేను బండ్ల నర్సింలు, S/o. లింబయ్య అను నేను నా పేరు గాడిచెర్ల నర్సింలు, S/o లింబయ్యగా మార్చుకొనుచున్నాను. చిరునామా : 2-51, చిప్పలపల్లి గ్రామం, ముస్తాబాద్ మండలం, రాజన్నసిరిసిల్ల జిల్లా, తెలంగాణ - 505404.
(Ro.No. 47223)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# గోవిందారంలోఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## లబ్ధిదారులకు నూతన వస్త్రాల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త:



నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం భీమారం మండలం గోవిందారం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక పేద కుటుంబాలు నేడు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహ యోగం కల్పించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ముఖ్యమంత్రి మార్గనిర్దేశంలో నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహార యాత్ర కు వెళ్లిన గడి పాఠశాల విద్యార్థులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సారెస్పీ క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్ర కు వెళ్లారు. ఎలాగందుల కోట చరిత్రలో కీలకమైన పోరాటాలు జరిగిందని, చిల్డ్రన్ పార్క్‌లో పిల్లలకు ఆటపాటతో పాటు ప్రాకృతిక సౌందర్యం ఎలా ఉందో చూపుతుందని, డీర్ పార్క్‌లో జంతువుల్ని ప్రత్యక్షంగా చూడటంతో సహజ ప్రదేశాలపై ప్రేమ పెరుగుతుందని, అలాగే కొండ చెరువు సహజ సౌందర్యంతో పాటు, పర్యావరణం పరిరక్షణలో దాని ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, ధనలక్ష్మి, సుమలత, సరస్వతి, భవాని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ వీర హనుమాన్ విజయ యాత్ర కరపత్రాల ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్లలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈనెల 28న నిర్వహించే శ్రీ వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాలను స్థానిక వాసవి కళ్యాణ మండపంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయ యాత్రలో హిందూ బంధువులతో పాటు హనుమాన్ దీక్షాపరులు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల యువత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్ , ఏబీవీపీ , అన్ని హిందూ సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్లలో ఘనంగా 13వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోరుట్ల పట్టణ జనసేన పార్టీ కోరుట్ల పిఓసి వోడ్నాల రామారావు, వీర మహిళ వోడ్నాల సౌజన్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేసారు. అనంతరం సివిల్ హాస్పిటల్ లో జనసేన పార్టీ తరపున పేషంట్ల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసి, హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అడ్లగట్ల సురేష్, వనతడుపుల సంజీవ్, మాసం విజయ్ కుమార్, గట్ల నరేష్, ఈశ్వర్ నగర్ ఉపసర్పంచ్ రమేష్, వేములకుర్తి ప్రభాకర్, కట్ట రంజిత్, ఉషకోలా శశి, దాసోహం అనిల్, ప్రశాంత్, చిలివేరి మణిదీప్, కోటగిరి సంపత్, తుమ్మ సురేష్ పులి అనిల్, సాయి కృష్ణ, చెప్పెల్లి రాజు స్వామి, పాల్గొన్నారు.

# హిందూ ద్రోహి తుంగతుర్తి ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులపై బూతు పదాలు వాడినందుకు క్షమాపణలు చెప్పాలని అఖిల బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం తాసిల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గాంధీభవన్లో 12వ తేదీన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణకు ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవి ప్రమాణ స్వీకారం జరిగిన సభలో బ్రాహ్మణులు మానకొండూరు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ బాపనోళ్ళు చదివిన మంత్రాల్లో లం కొడుకు లాంటి బూతు పదాలు పలికారు. ఈ సభలో అడ్లూరి లక్ష్మణ్ పొన్నం ప్రభాకర్ తదితర మంత్రులు పలువురు దళిత ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బహిరంగంగా వేదమంత్రాల అర్థం తెలుసుకోకుండా వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులను పరుష పదజాలంతో ఆయన మాట్లాడడం సరి కాదని అన్నారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ వేద ఆశీర్వచనం చేసి శతమానం భవతి లాంటి వేదవాక్కులు పలికిన బ్రాహ్మణులను వేదాలను కించపరిచే విధంగా మాట్లాడాన్ని ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సభలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు కూడా వింటూ ఉండగా ఇలాంటి పరుష పదాలు వాడిన వ్యక్తిని ఎవరు కూడా అడ్డుకోలేకపోవడం ఇది హిందూ ధర్మం దౌర్భాగ్యం అని అన్నారు. ఏ మతంలో అయినా ఆశీస్సులు అందజేసేటప్పుడు తిట్ల పురాణం ఉండదని అన్ని మతాలు మంచినే బోధిస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి తాము వెనుకాడమని కరాకండిగా తెలిపారు. ప్రతి బ్రాహ్మణుడు లోకాసమస్తా సుఖినోభవంతు అందరూ బాగుండాలని ప్రతినిత్యం కోరుకుంటారని అలాంటి బ్రాహ్మణులను దుర్భాషలాడడం తుంగతుర్తి ఎమ్మెల్యేగా ఆ పదవికి ఆయన అనర్హుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఆది జాంబవ పరియోజన ప్రాంత ప్రముఖ అలగుర్తి లక్ష్మీనారాయణ బ్రాహ్మణ సంఘ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ మాట్లాడుతూ బీసీ సీ గ్రూపుకు చెందిన వ్యక్తి తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ ఎస్సీ సర్టిఫికెట్ తో ఎమ్మెల్యేగా గెలుపొందారని మొట్టమొదట ఆయన రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు దీనివల్ల దళిత జాతికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. వేదాల అర్థం తెలుసుకొని మాట్లాడాలని మందుల సామెల్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మోతే ఉమాకాంత్ శర్మ, నాయకులు సిరిసిల్ల రాజేందర్ శర్మ, సురేష్ శర్మ, సంగనభట్ల గుండయ్య శర్మ మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, నేరెళ్ల శ్రీనివాస్ చారి, మెట్ట కిరణ్ భాస్కర్ శర్మ, కొత్తపల్లి శ్రీనివాస్ శర్మ గుండి శ్రీనివాస్ శర్మ, కొత్తపెల్లి రాజశేఖర్ , రుద్రాంగి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

# దేశాన్ని ఏకం చేసేదే మన సంస్కృతి

## ఆర్ఎస్ఎస్ ప్రాంత

## కార్యకారిణి సభ్యులు దక్షిణామూర్తి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:




కులం, మతం, భాష, వేషం ఏదైనా మన సంస్కృతి ఒకటేనని భారతదేశాన్ని ఏకం చేసే మన భారతీయ సంస్కృతినీ కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్రీయ స్వయంసేవక సంఘం తెలంగాణ ప్రాంత కార్యకారిని సభ్యులు బూర్ల దక్షిణామూర్తి అన్నారు. ఆర్ఎస్ఎస్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉగాది ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ స్వయం సేవకులు పూర్ణ గనవేశతో నగరంలో పథసంచలనం నిర్వహించారు. గీత విద్యాలయం నుండి ఒక వాహిని, హనుమాన్ వాడ బీరప్ప టెంపుల్ నుండి మరోవాహిని పథసంచలనం నిర్వహిస్తూ తాసిల్ చౌరస్తా వద్ద ఒకటిగా కలిసిపోయి విద్యానగర్ రామాలయం వరకు చేరుకన్నారు. దారి పొడవున మహిళలు భగవద్వజానికి పూలు చల్లి స్వాగతం పలికారు. అనంతరం విద్యానగర్ రామాలయ మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ఒరుగంటి నితిన్ రావు పాల్గొనగా ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్, జిల్లా సంఘచాలక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, నగర సంఘచాలక్ పురుషోత్తం పాల్గొన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ ఎన్నో వేల సంవత్సరాల గొప్ప చరిత్ర కలిగిన భారతదేశాన్ని మన అనైక్యత కారణంగా విదేశీయులు పరిపాలించారన్నారు. దేశానికి ఎప్పుడు ఆపద కలిగినా మహనీయులు జన్మించి దేశాన్ని కాపాడారని తెలిపారు. గ్రీకులు, హునులు, కుషానులు, శకులు, మొగలులు, ఆంగ్లేయులు తదితర విదేశీయులను ఎదిరించి శాలివాహనుడు, విక్రమాదిత్య మహారాజు, రాణా ప్రతాప్ శివాజీ లాంటి మహావీరులు మన దేశాన్ని కాపాడారని తెలిపారు. రామకృష్ణ పరమహంస, దయానంద సరస్వతి, వివేకానంద, శంకరాచార్య లాంటి వ్యక్తులు సనాతన హిందూ ధర్మాన్ని కాపాడారని వివరించారు. సంస్కృతి ఎంత గొప్పదైనా దానిని కాపాడుకునే సమాజం లేనట్లయితే ఆ దేశం మనుగడ అసాధ్యమని, దీనిని దృష్టిలో పెట్టుకొని డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని 100 సంవత్సరాల క్రితం ప్రారంభించాడని వివరించారు. ప్రతిరోజు ఒక గంట సేపు శాఖా కార్యక్రమాల ద్వారా వ్యక్తి నిర్మాణ కార్యాన్ని ఆర్ఎస్ఎస్ చేపడుతుందన్నారు. ఆర్ఎస్ఎస్ ద్వారా శిక్షణ పొందిన ఎంతోమంది స్వయం సేవకులు సమాజంలోని అన్ని జీవన రంగాల్లో తమ ప్రభావాన్ని చూపుతూ ఈ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఒకప్పుడు హిందువులు ఒక్కటిగా కలిసి ఉండే పరిస్థితి ఉండేది కాదని 100 సంవత్సరాల ఆర్ఎస్ఎస్ కృషి వల్ల నేడు లక్షలాది హిందువులు గర్వంగా తాము హిందువునని చెప్పుకుంటున్నారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ చేపట్టే సేవా కార్యక్రమాల ద్వారా సంఘాన్ని వ్యతిరేకించే వారు సైతం సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. ఆర్ఎస్ఎస్ ను పూర్తిగా వ్యతిరేకించిన మొదటి ప్రధాని నెహ్రూ చైనా యుద్ధంలో భారత సైన్యానికి ఆర్ఎస్ఎస్ అందించిన సేవలకు గుర్తింపుగా 1963 జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్వయం సేవకులను ఆహ్వానించారని గుర్తు చేశారు. అంటరానితనం, ఉచ్ఛ, నీచ, బేధ భావం సంఘంలో లేవని అందరూ సమానం అనే భావన ఆర్ఎస్ఎస్ లో ఉంటుందనే విషయాన్ని డాక్టర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ సంఘ శిబిరాలను సందర్శించడం ద్వారా తెలుసుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు నిత్య శాఖలో పాల్గొని దేశం కోసం, ధర్మం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణానికి చెందిన 500 మంది గణ వేషధారి స్వయం సేవకులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఉగాది పచ్చడిని స్వీకరించారు.

# ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 14, ప్రభాతవార్త :



రెవెన్యూ ఉద్యోగులకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని శ్రీ ఉషోదయ పాఠశాల మైదానంలో ఆదిలాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులకు పని ఒత్తిడి అధికంగా ఉంటుందని, ఒక్కొక్కసారి నిర్ణీత పని వేళలను మించి పని చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ తరుణంలో రెవెన్యూ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడంతో పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని తెలిపారు. కార్యాలయాలలో పని ఒత్తిడి దృష్ట్యా శారీరక శ్రమ లేకుండా పని చేయడంతో



40 సంవత్సరాల వయసుకే దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉద్యోగులకు శారీరక శ్రమ తప్పనిసరిగా ఉండాలని, నిత్యజీవితంలో వ్యాయామం ఒక భాగంగా పాటించాలని తెలిపారు. అనంతరం ఆర్.బి.హెచ్.వి. పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఏప్రిల్ 16వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ 1, 2 పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు, ఎస్.ఎస్.సి. ఒకేషనల్ కోర్స్ (థియరీ) పరీక్ష ఉదయం 9:30 గంటల నుండి 11:30 గంటల వరకు, మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా-1లో క్వార్టర్ కౌన్సిలింగ్

## మంత్లీ రేటెడ్ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్ల కేటాయింపు



గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి రామగుండం రీజియన్‌లో విధులు నిర్వహిస్తున్న మంత్లీ రేటెడ్ ఉద్యోగుల కోసం క్వార్టర్ల కేటాయింపునకు సంబంధించి క్వార్టర్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌సీఓఏ క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో క్వార్టర్ అలాట్‌మెంట్ కమిటీ ప్రతినిధిగా ఆర్.జి-1 ఏరియా పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్లీ రేటెడ్ ఉద్యోగులకు క్వార్టర్ బెటర్‌మెంట్ మరియు కొత్త క్వార్టర్‌ల కేటాయింపుల కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఉద్యోగుల అర్హత, గ్రేడ్, పదవులను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా క్వార్టర్లను కేటాయించినట్లు అధికారులు తెలిపారు. కౌన్సిలింగ్‌లో భాగంగా ఐబీ కాలనీ, శారదానగర్, బస్టాండ్ కాలనీ, జీఎం ఆఫీస్ కాలనీ, గంగానగర్, జవహర్ నగర్, పవర్ హౌస్ కాలనీ, తిలక్ నగర్ ప్రాంతాల్లోని సీ-టైప్, ఎస్‌సీ-2, బీసీహెచ్ టైప్, డీ, టీ-2, ఎండీ, ఎస్టీ-2 టైప్ క్వార్టర్లకు సంబంధించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎన్‌సీడబ్ల్యుఏ పరిధిలోని మంత్లీ రేటెడ్ ఉద్యోగులలో ఏ-1 నుంచి ఎచ్ గ్రేడ్ వరకు ఉన్న ఉద్యోగులకు మొత్తం 318 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, 36 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో నలుగురికి క్వార్టర్లను కేటాయించారు. అదే విధంగా సి గ్రేడ్ పైబడిన ఉద్యోగులకు సంబంధించిన 46 చేంజ్ ఆఫ్ క్వార్టర్ అవకాశాలకు 76 మంది దరఖాస్తు చేయగా, 21 మందికి క్వార్టర్లు కేటాయించారు. ఈ మొత్తం ప్రక్రియను అధికారుల సమక్షంలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్, సంక్షేమ అధికారులు రవీందర్, పీవోఏ దేవాచారి, క్వార్టర్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌తో పాటు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద

# విద్యార్థులకు మజ్జిగ పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఎండల తీవ్రత మధ్య పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉపశమనం కల్పించేందుకు సుల్తానాబాద్ పట్టణంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎండల వల్ల ఇబ్బంది పడకుండా ఉండేందుకు చల్లని మజ్జిగను అందించారు. దీంతో పరీక్షా కేంద్రాలకు వచ్చిన విద్యార్థులు మజ్జిగ తీసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి, ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సమయంలో సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ ప్రిన్సిపాల్ సత్యం, విఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు వేముల కిరణ్, బైరగొని రవీందర్, మద్దెల రామకృష్ణ, ఎస్.కె ఇక్బాల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటు వ్యాధి

# నివారణ టీకాలు వేయించాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధుల బారి నుంచి కాపాడుకోవాలని కాసులపల్లి సర్పంచ్ గద్దల రాజశేఖర్ కోరారు. పెద్దపెల్లి మండలంలోని కాసులపల్లి గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని పశువులకు ఆయన స్వయంగా చెవిపోగులు వేయించారు. పశువైద్యాధికారి అఖిల్ రాజ్ మాట్లాడుతూ, పశువులకు సకాలంలో టీకాలు వేయించుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని వివరించారు. రైతులు తమ పశువుల ఆరోగ్య స్థితిగతులపై నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు బి.శ్రీనివాస్, డి.రవీందర్, కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పల్లిమక్త లో పశువైద్య శిబిరం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ జిన్న అనుష తెలిపారు. శనివారం గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో మూడు నెలల పైబడిన లేగ దూడలు, బర్రెలు, ఆవులు, ఎడ్లకు, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశు వైద్యాధికారులు సూచించిన విధంగా పశువులకు టీకాలు వేయడంతో పాటు శుభ్రంగా ఉండేలా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకుడు జిన్నా అనిల్ కుమార్, మండల పశు వైద్య అధికారి సాహితి, వార్డు సభ్యులు, పశు వైద్య సిబ్బంది కనకలక్ష్మి శ్రీ,శేఖర్, తిరుపతి రెడ్డి, గోపాలమిత్రలు దినేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మండలంలోని 132 కెవి సబ్ స్టేషన్ లో నిర్వహణ మరమ్మత్తు పనులు చేపట్టినందున ఆదివారం విద్యుత్ అంతరాయం కలుగుతున్నట్లు మండల విద్యుత్ అధికారి శ్రీనివాస్ తెలిపారు విద్యుత్ అంతరాయం సమయం:ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఉంటుందని ఆయన తెలిపారు మండలంలోని అన్ని గ్రామాలు, వ్యవసాయ మోటార్లు, గృహాలు వ్యాపార సంస్థలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంద నీ ఆయన తెలిపారు మండల ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని మసీదు ఆవరణలో మాజీ మండల అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముస్లిం సోదరులకు శనివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరుల రంజాన్ ఉపవాస పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు భారతదేశంలో విభిన్న కులాలకు అనుకూలంగా ఉండే మనదేశంలో ముస్లిం సోదరులు హిందూ సోదరులు అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరు సోదరభావంతో కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గా జన వీణ సదయ్య, సర్పంచులు బంగారు రమేష్, ఆ రెల్లి రమేష్, మండల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చైర్మన్ సబ్బని రాయమల్లు, స్థానిక ఉప సర్పంచ్ గోలి సుధాకర్ మాజీ సర్పంచులు సర్పంచ్ మాదాసు సతీష్ లు ముస్లిం సోదరులు ఉన్నారు.

# యువతకు మెడికల్ కోడింగ్ శిక్షణతో ఉపాధి అవకాశాలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో యువతకు మెడికల్ కోడింగ్, బిల్లింగ్ శిక్షణ కార్యక్రమం ద్వారా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. హెల్త్‌కేర్ రంగంలో మెడికల్ కోడింగ్, బిల్లింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈ నెల 16 నుండి పెద్దపల్లి తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) రీజినల్ సెంటర్‌లో శిక్షణ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫార్మసీ, బయోటెక్నాలజీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పెద్దపల్లి టాస్క్ రీజినల్ సెంటర్‌ను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని, 9059506807 నంబర్‌కు కాల్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని కలెక్టర్ వెల్లడించారు. శిక్షణకు హాజరు కావడం తప్పనిసరి అని, పూర్తి హాజరు ఉన్న వారికి మాత్రమే సర్టిఫికెట్లు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## చలనచిత్ర దర్శకునికి సన్మానం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన "బ్యాండ్ మేళం " చిత్ర దర్శకుడు జవ్వాజి సతీష్ ని శనివారం మెట్ పల్లి పట్టణంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు బద్దం గంగాధర్ మాట్లాడుతూ, మన ప్రాంతం నుండి వెండి తెరపై మరో దర్శకుని తళక్కుమనడం మన అదృష్టం అన్నారు. ఈ నెల 26 న విడుదల కానున్న చిత్రం భారీ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం దర్శకుడు సతీష్ మాట్లాడుతూ, నన్ను మాత్రమే కాకుండా, నేను దర్శకత్వం వహించిన సినిమాని కూడా వీక్షించి, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, పుప్పాల భాను మూర్తి, తోగిటి రాజశేఖర్, కటకం వేణుగోపాల్, పసునూరి శ్రీనివాస్, బిజెపి నాయకులు పీసు రాజేందర్, గోపనవేణి రమేష్, గాజనవేని మహేష్, కల్లూరి అశోక్, మంగ అరుణ్, గూడ కర్రోళ్ల రామ్ రెడ్డి, నందగిరి రాజేంద్రప్రసాద్, ఊళ్ళేంగల మోహన్, వెగ్గెలం చరణ్ ఉన్నారు.

## ముదిరాజులను ఆదుకోవాలి

– ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సబ్బని శ్రీనివాస్



**మల్లాపూర్ ప్రభాతవార్త** ముత్యంపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సబ్బని శ్రీనివాస్ ముదిరాజులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముదిరాజ్ లు వృద్ధిలోకి రావడానికి, సమాజంలో స్వావలంబి జీవితం సాగించడానికి తీసుకోవాల్సి న చర్యలపై ఆయన ప్రత్యేకంగా సూచనలు చేశారు. అధ్యక్షుడు శ్రీనివాస్ ముఖ్యంగా వృద్ధాప్య పింఛన్లు, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు, స్వయం సహాయ కార్యక్రమాలు, ఆరోగ్య రక్షణ, వైద్య సౌకర్యాలు, యువతకు విద్యా, నైపుణ్య అవకాశాలు వంటి అంశాలను సూచించారు: ముదిరాజులు అనుభవజ్ఞులు, సమాజానికి మార్గదర్శకులు. వారికి సన్మానం, అవసరమైన సహాయం అందించడం మన బాధ్యత" అని ఆయన చెప్పారు. సమాజంలోని ప్రతి వ్యక్తి, సంఘం ఈ సూచనలను పాటించి ముదిరాజుల అభివృద్ధికి తోడ్పడాలనే అభిప్రాయం వ్యక్తమైంది.

## ఈద్గా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** రాబోయే రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్ద పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. శనివారం కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులతో కలిసి ఈద్గా వద్ద పనులను పరిశీలించారు. రంజాన్ పండుగ కోసం కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అత్యధిక నిధులు మంజూరు చేయించారని వారికి పాలకవర్గం తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, రెబ్బాస మహేష్ యాదవ్, అజీమ్, కాంగ్రెస్ నాయకులు ముఖీం, మహమ్మద్ రైసుద్దిన్, లతీఫ్, ఇంతియాజ్, సమ్ము, ఫసి, మహమ్మద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కనిపించే దేవుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

దేవుడు ఎక్కడున్నాడో ఎవరికీ తెలియదు కానీ నిజంగా చావు అంచుల దాక వెళ్లిన వ్యక్తిని కాపాడిన నిజమైన దేవుడు మా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అని శనివారం ఒక భాధిత వ్యక్తి కన్నీళ్ళ పర్యంతమయ్యాడు. వివరాల ప్రకారం మండలములోని వల్లంపట్ల గ్రామఅభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే



చావుతో పోరాడి బయట పడిన స్థానిక ఎంపిటిసి నాయిని స్రవంతి భర్త రమేష్ గౌడ్ ను శనివారం పరామర్శించారు. పేద కుటుంబానికి చెందిన రమేష్ కొద్ది నెలల క్రితంతీవ్ర అనారోగ్యానికి గురి కాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో మెరుగైన చికిత్స కోసం సంబంధిత వైద్యులతో ఎప్పటికప్పుడు మాట్లాడి ప్రభుత్వం ద్వారా ఎల్ వో సి ని కూడా అందించారు. చావుతో పోరాడి బతికి బయట పడ్డ రమేష్ శనివారం మాట్లాడుతూ నా చికిత్స కు సహకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు మాజీ ఎంపిపి రమణారెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.

## పశువులకు గాలికుంట టీకా వేయించాలి

**.సర్పంచ్ లావణ్య..**



**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**పశువులకు ఉచిత గాలికుంట టీకా వేయించాలని సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి అన్నారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలి కుంట పశువుల నివారణ టీకాల కార్యక్రమాన్ని సర్పంచ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గాలి కుంట వ్యాధి అనేది అత్యంత ప్రమాదకరమైందని అన్నారు. ఈ వ్యాధి సోకిన పశువు కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ప్రాణాలు సైతం కోల్పోవడం జరుగుతుందని దీని పై రైతులకు అవగాహన ఉండాలని అన్నారు. రైతులు ఈ టీకాలను ప్రతి పశువుకు కచ్చితంగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిలివేరి లావణ్య చిరంజీవి, మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ జిల్లా డైరెక్టర్ కొక్కిరాల సూర్యరావు, చిలుకపెల్లి నర్సయ్య, దేవయ్య, మధు, బాబు, అంజయ్య, రాజయ్య, మండల పశు వైద్య అధికారులు, రైతులుపాల్గొన్నారు..

## పదవితరగతి విద్యార్థుల కోసం సర్పంచ్ సాయం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త** మండలములోని వల్లంపట్ల ప్రభుత్వ పాఠశాల పదవతరగతి విద్యార్థుల రవాణా కోసం స్థానిక సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ శనివారం రెండు వాహనాను తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. పదవితరగతి పరీక్షలు ఆరంభమైన దృష్ట్యా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను సమయానికి తరలించడానికి రెండు ఆటోలను ఏర్పాటు చేశామన్నారు. అయితే వల్లంపట్ల పాఠశాల విద్యార్థులు గాలిపెల్లి పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రములో పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రవాణా సౌఖర్యం కల్పించామని సర్పంచ్ తెలిపారు.



# మెట్‌పల్లి వార్త



## బంటు పేటలో బోరు మోటార్ ప్రారంభం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:





పట్టణంలోని బంటు పేట మాల సంఘ భవనంలో నూతన బోరు మోటార్ ను 14వ వార్డు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్ శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మాల సంఘ భవనంలో పాత బోర్ మోటర్ చెడిపోవడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్ నూతన మోటార్ ప్రారంభించారు. అనంతరం బంటు పేట మాల సంఘ సభ్యులు, మహిళలు కౌన్సిలర్ దంపతులను సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బిట్లుగు కార్తీక్, కారం నరేష్, గుమ్మడి విక్రమ్, కంబ అశోక్, కంబ నాగరాజు, బొలుమల్ల సుమన్, కారం కిషోర్, బొల్లుమల కిరణ్ రాజేందర్, మహిళా సంఘ సభ్యులు దొంగేరి విజయ, పొట్ట లలిత, కారం రజినీ, లక్ష్మీ, రాసమొల్ల రాజమణి, బోల్ల మల్ల దివ్య , కారం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 13వ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మెట్ పల్లి పట్టణ జనసేన పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి, వివేకానంద విగ్రహానికి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లలను పంపిణీ చేయగా, రాధ్యా బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించగా జనసేన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు సుమారు 60మంది స్వచ్ఛందగా రక్తదానం చేశారు. అయ్యప్ప గుడి ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం రోడ్డు పైన ఉండే నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందు తీసుకెళ్తామని, అలగే రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎలుగందుల అజయ్ కుమార్, బండి రమాదేవి, మ్యాడరపు మారుతి, అబ్బూరి ఆనంద్ రాజ్ గౌడ్, కోటగిరి అరుణ్ గౌడ్, వన్నెల రాకేష్, కదరి శ్రీకాంత్, పర్రె సంతోష్, రాంప్రసాద్, యూసుఫ్ నగర్ ఉపసర్పంచ్ బసవేని రమేష్, మణి సాయి, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

నిరుపేదల వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు,స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.శనివారం పెద్ద లింగాపూర్ గ్రామంలోవైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ను శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వైద్యఆరోగ్యశాఖ ద్వారా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు.మారుమూల గ్రామాలకు ఈ శిబిరాలను మరింత విస్తరింపజేస్తామన్నార.రేవంత్ రెడ్డి సర్కార్ ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడమే కాకుండా అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులోఉన్నాయన్నారు.ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులతోపాటు



వైద్యేతర సిబ్బందిని నియమిస్తున్నదని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత,వైద్యులు జీవన జ్యోతి,శ్రావ్య,సాయికళ్యాణ్,నీలిమ,శ్రవణ్, సాయి దీప్,వంశీధర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ వసంత నర్సయ్య,నాయకులు రమణారెడ్డి,రాజేందర్ రెడ్డి,నవీన్,వెంకట్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్షి ్మ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో విద్యార్థులు ఔషధ గుణాలు ఉన్న మొక్కలను నాటారు. ఔషద గుణాలు గల మొక్కలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని విద్యార్థులు వాటిని పెంచడంలో అభిరుచి ఏర్పరచుకొని సమాజంలో ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించే



విధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పిఓ ధర్మపురి, ఆంజనేయులు, వాణి లతోపాటు అధ్యాపక అధ్యాపకేతర బృందం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు

## నర్సరీలో ని మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :




నర్సరీలలోని మొక్కలను ఎండిపోకుండా నీళ్లు పోయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సిబ్బందికి సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ గారిమ అగర్వాల్ , మున్సిపల్ చైర్మన్ జిందం కళ మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు . నర్సరీలో మొక్కలకు అవసరాన్ని బట్టి నీళ్లు పడుతూ జాగ్రత్తగా చూసుకోవాలని స్వచ్ఛత నియమాలను పాటించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు , మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాషా, కౌన్సిలర్ సభ్యులు ఆడెపు చంద్రకళ , మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## హైమాస్ విద్యుత్ దీపం బిగింపు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రేపాక గ్రామ పెద్దమ్మ ఆలయ ఆవరణలోశనివారం హైమాస్ విద్యుత్ దీపం బిగించారు.ముదిరాజ్ కులస్తుల కోరిక మేరకు ఏర్పాటు చేసినట్లు స్థానిక సర్పంచ్ కాత మల్లేశం పేర్కొన్నారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారముతో దాదాపు లక్ష రూపాయల విలువ చేసే లైటును ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,మహేష్, వార్డు సభ్యులు,ముదిరాజ్ కులస్తులు ఉన్నారు.

## కష్టకాలంలో రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం..

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల ఎక్స్ రోడ్ లో మానకొండూరు ఎమ్మెల్యే,టీపీసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణకు మండల కాంగ్రెస్ శ్రేణులు,రైతులు శనివారం ఘన స్వాగతం పలికారు.ఈ మేరకు కాళేశ్వరం 11వ ప్యాకేజి పరిధిలోని ఎల్ ఎం4,ఎల్ఎం 6 కాల్వ పెండింగ్ పనులకు 3.19 కోట్ల రూపాయలను మంజూరు చేయడం పట్ల మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ,రైతులు,మండల కాంగ్రెస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లెల్ల ఎక్స్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావ్,శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారికి అండగ ఉంటామని పేర్కొన్నారు.గత ప్రభుత్వ పాలనలో నిరక్ష ్యన్నికి గురైనా కాల్వ పనులు ప్రజా ప్రభుత్వంలో ప్రారంభం కాబోతున్నాయని అన్నారు.భవిష్యత్తులో ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరు అండగా ఉండలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచ్ లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు,సీనియర్ నాయకులు,మండల రైతులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## చిప్పలపల్లి సబ్ స్టేషన్ సామర్థం పెంపు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామములో గతములో ఉన్న 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో 16 లీజుతి పవర్ విద్యుత్ కెపాసిటీ స్థానములో 31.5 కెపాసిటి గల పెద్ద పవర్ ట్రాన్స్ఫార్మర్ ను బిగిస్తున్నట్లు సెస్ డిఇ ఎన్ అంజయ్య తెలిపారు.ఈ కెపాసిటి పెంపునకు చాలా కాలం నుండి ప్రయత్నాలు చేసినా సాధ్యము కాలేదు, ఇప్పుడు సాకారమైందని అన్నారు.ఈ ట్రాన్స్ఫార్మర్ మార్పిడి పనులు సోమవారం సాయంత్రం లోగా పూర్తి చేస్తామని అన్నారు.మండలములోని ముస్తాబాద్,తెర్లుమద్ది, పోతూగల్,గన్నెవారి పల్లె,గంభిరావూపేట మండలములోని లింగన్నపేట,నర్మాల,కొత్తపెల్లి,గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే వినియోగదారులు సహకరించాలని డిఈ అంజయ్య అన్నారు.




## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన బెదుర అజయ్

ముస్తాబాద్ ప్రభాత వార్త:



గూడెం గ్రామానికి చెందిన బెదుర అజయ్ తెలంగాణ యూనివర్సిటీలో ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ చదువుత ున్నాడు.జాతీయ స్థాయిలో జరిగే హ్యాండ్ బాల్ పోటీలకు తెలంగాణ యూనివర్సిటీ జట్టుకు అజయ్ నీ ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా విభాగం అధికారులు తెలిపారు.తమిళనాడు రాష్ట్రంలో ఈ నెల 17న జరగబోయే అంతర్ విశ్వవిద్యాలయ హ్యాండ్ బాల్ పోటీలలో తెలంగాణ యూనివర్సిటీ జట్టు తరపున అజయ్ అడనున్నాడు.తెలంగాణ యూనివర్సిటీ జట్టులో అజయ్ స్థానం సంపాదించడం విశేషమని, తెలంగాణ యూనివర్సిటీ డైరెక్టర్,క్రీడా విభాగం అధికారులు అజయ్ ని అభినందించారు.

## పది విద్యార్థులకు ఉప సర్పంచ్ ప్యాడ్స్,పెన్నులు పంపిణీ..



తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో 10వ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు గ్రామ ఉపసర్పంచ్ పుట్ట భాను సొంత ఖర్చులతో ప్యాడ్స్,పెన్నులు అందజేయగా సర్పంచ్ జంగిటి అంజయ్య తో కలిసి ఉప సర్పంచ్ భాను విద్యార్థులకు శనివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు మంచిగా వ్రాసి,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు అందజేసిన ఉప సర్పంచ్ భానుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంగిటి అంజయ్య,ఉప సర్పంచ్ పుట్ట భాను,మాజీ ఫ్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్,సుమన్,సుధాకర్,రాజు, బాలయ్య,జలంధర్,దేవేందర్,శేఖర్,రమేష్,శంకర్, మల్లేశం,ప్రభాకర్,దేవరాజ్,వినయ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కుసుమరామయ్య ఉన్నత పాఠశాల, నెహ్రూ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ



**●పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన**
**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా శనివారం జగిత్యాలలోని ప్రభుత్వ పాఠశాల (పురానిపేట) పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూవిద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ పరిశీలనలో డి ఈ ఓ కె. రాము , తహసీల్దార్ రామ్మో హన్, సంబం ధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**-పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి**
**-నిరాహార దీక్షలో ఓసి నేతలు కిషన్ రెడ్డి, రాజన్నల విజ్ఞప్తి**

**జగిత్యాల , బ్యూరో ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు విడుతల రైతు భరోసా నిధులను వెంటనే ఖాతాల్లో జమ చేయాలనీ ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న లు కోరారు. అన్నదాతలకు అండగా రైతుల సమస్యలు తీర్చాలని ఓసి నేత ముచ్చ సమ్మి రెడ్డి నిరాహార దీక్ష హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఓసి జేఏసీ, రైతు ప్రజా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టగా జగిత్యాల నుండి మహంకాళి రాజన్న , ఎన్నం కిషన్ రెడ్డి , ఓసీ జేఏసీ నాయకులు కట్కూరి చంద్రమౌళి , సూర శ్రీనివాస్ లు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా ఓసి నాయకులు కిషన్ రెడ్డి, రాజన్నలు మాట్లాడుతూ ఓసి ల్లోని పేదల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేయాలనీ, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు జారిలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులు ఆపై మొత్తాన్ని చెల్లించినప్పటికి మిగతా 2 లక్షలు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలనీ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సన్న, దొడ్డు రకాల వరికీ ఐదు వందల బోనస్ ఇవ్వాలన్నారు. రైతే రాజు అని చెప్పుకోవడమే కానీ పాలకులు రైతులను నిరక్ష ్యంల చేస్తున్నారని మండిపడ్డారు. పొలాడి రామారావు పిలుపిచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం లోపే రైతు భరోసా, రుణమాఫీ చేయాలనీ కిషన్ రెడ్డి, రాజన్నలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యాప్ ల్లో కాదు షాపుల్లో ఎరువులు అందించాలన్నారు. ఏప్రిల్ 28 న కరీంనగర్ లో లక్షమంది రైతులతో నిర్వహించే రైతు మహా గర్జన సమరభేరి సభను విజయవంతం చేయాలనీ కిషన్ రెడ్డి, రాజన్నలు పిలుపునిచ్చారు. రైతులు ఎదుర్కొంటున్నా సమస్యలను ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు చొరవ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వారు కోరారు. నిరాహార దీక్షలో ఓసి జేఏసీ, రైతు ప్రజాసంఘాల వేదిక జాతీయ అధ్యక్షులు పొలాడి రామారావు, ఓసి జేఏసీ రాష్ట్ర నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, కంకణాల సరోజన, పెండ్యాల రాంరెడ్డి, స్వామిరెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పొరెడ్డి శంతన్ రెడ్డి, సంధి తిరుపతి రెడ్డిలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శివపంచాయతన సహిత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ గోపాల్‌రావుపేట గ్రామంలో శ్రీ శివపంచాయతన సహిత ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించబడింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఎమ్మెల్సీ, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్‌ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న వీరికి గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అతిథులు స్వామివారిని దర్శించుకుని, శాస్త్రోక్తంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు హోమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల మధ్య ఐక్యత, శాంతి చేకూరుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మకర్తలు, గోపాల్ రావు పేట గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# కొడిమ్యాలలో ఉచిత వైద్య శిబిరం

**300 మందికి పరీక్షలు**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 300 మందికి మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ రాకేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగుల అవసరాన్ని బట్టి షుగర్, బీపీ, ఈసీజీ, 2దీ ఎకో పరీక్షలు నిర్వహించి వ్యాధులను గుర్తించి తగిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్బంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటలపాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# బాలపల్లిలో ఇందిరమ్మ గృహ ప్రవేశం

**-పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ బాలపల్లి గ్రామంలో శనివారం పొలాజీ గంగాచారి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి , నూతన గృహంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొని, లబ్ధిదారుడు గంగాచారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడి సొంతింటి కల నెరవేరడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా ఎంతోమంది నిరుపేదలకు ఆశ్రయం లభిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, గంగాచారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ముస్లిం కమిటీ ఎన్నికల కమిషనర్‌గా ఇమ్రాన్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జమా మసీద్‌లో ముస్లిం మత



పెద్దలు, ముస్లిం కమిటీ సమావేశం నిర్వహించి సెంట్రల్ ముస్లిం కమిటీ ఎన్నికల కమిషనర్‌గా సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ ఇమ్రాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఎన్నికల కమిషనర్‌గా ఉన్న మహమ్మద్ అలీ గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన లెక్కలు చూపించకపోవడంతో పాటు నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపిస్తూ మత పెద్దలు ఆయనను తొలగించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిషనర్ మొహమ్మద్ ఇమ్రాన్‌ను మత పెద్దలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ భారీ, జనరల్ సెక్రటరీ హాజా నయుముద్దీన్ మంజూర్, అబ్దుల్ సజీద్, అఖీల్ ఉద్దిన్ జావీద్, పట్వారి సాజిద్, పట్వారి ముజాహిద్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నా, కౌన్సిలర్లు కమల్, అయూబ్ ఖాన్, అఫ్రోజ్, అహ్లే హదీస్ జగిత్యాల కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రషీద్, జమాతే ఇస్లామియా నాయకులు ఈమాదుద్దీన్, తౌహీద్ అలీ, పాత్రికేయులు మోసిక్, హైదర్ అలీ, అదిల్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

పదవ తరగతి పరీక్షల సందర్భంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని గీతనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కుసుమరయ్య పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలన్ని జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 34 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షలు సజావుగా, అవాంఛనీయ ఘటనలు లేకుండా జరగడానికి 163 బి ఎన్ ఎస్ ఎస్ (సెక్షన్ 144) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలని, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడ కుండా చూడలన్నారు. ఎస్పీ వెంట, డిఎస్పీ నాగేంద్రచారి, పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

## పేదల ఆత్మగౌరవం పెంపునకే ఇందిరమ్మ ఇళ్లు....ఎమ్మెల్యే కవ్వంపల్లి...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :
ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చెస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం తిమ్మాపూర్ మండలం



పోరండ్ల గ్రామంలో పార్నంది శ్రీలత/శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా వారిలో ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నామని ఆయన చెప్పారు. అర్హులైన వారందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణాలు చేపట్టని వారిని గుర్తించి వారి స్థానంలో అర్హులైన ఇతరులను ఎంపిక చేస్తామని ఆయన చెప్పారు. ప్రగతిలో ఉన్న ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోరండ్ల గ్రామ సర్పంచ అసోది శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ పోరండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు చింతల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతల లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, పోలు రాము, రమేశ్, జనార్ధన్ రెడ్డి, బొజ్జ రవి, గడ్డం రమేశ్ తదితరులు పాల్గొన్నారు

## పుస్తే, మట్టెలు అందజేసిన గడ్డం నాగరాజు..

మానకొండూర్, ప్రభాతవార్త:
మానకొండూరు మండల కేంద్రానికి చెందిన జన్ను కరుణ బాబు, చెల్లె జన్ను శ్రీ వాణి వివాహ వేడుకల సందర్భంగా శనివారం బిఆర్ఎస్ పార్టీ



రాష్ట్ర నాయకుడు గడ్డం నాగరాజు పెళ్లి కూతురుకు పుస్తే, మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మానకొండూరు మండల అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు, బోడ రాజశేఖర్, రావకట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి పరశురాములు, బొమ్మరవేణి మల్లయ్య, బొల్లం అనిల్, పిట్టల నరేష్, బుర్ర శ్రీను పాల్గొన్నారు..

## కాంగ్రెస్ లో చేరిన జంగపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త
గన్నేరువరం మండలం జంగపల్లి గ్రామ సర్పంచ్ తాడూరి కరుణశ్రీ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ మహంకాళి ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్ లో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వారితోపాటు వార్డు సభ్యులు ఇరుమాండ్ల ఎల్లేష్ , అలువాల ప్రదీప్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గన్నేరువరం మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరితో కలిసి పనిచేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు చేరే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి, పార్టీ నాయకులు అలువాల కోటి, నందికొండ తిరుపతిరెడ్డి, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు



## వేం నరేందర్ రెడ్డిని అభినందించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన పాత్ర పోషిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సలహాదారుగా వ్యవహరించిన వేం నరేందర్ రెడ్డి రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకుడు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసిన అభినందనలు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహబూబాబాద్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది చెరగని ముద్ర వేసుకున్న ఆయన, ప్రస్తుతం ముఖ్యమంత్రికి మార్గదర్శకం చేస్తూ కీలకంగా వ్యవహరించడమే కాకుండా పలు ప్రణాళికల రూపకల్పనలో చాలా గొప్ప పాత్ర పోషిస్తూ ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు నమ్ముకుంటూ పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండడం వారికి ప్రతిష్టాత్మకమైన రాజ్యసభ సీటు రావడం జరిగిందని కొనియాడారు. రానున్న రోజుల్లో చేపట్టబోయే పలు కార్యక్రమాలకు మద్దతు తెలుపుతామని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్....

తిమ్మాపూర్, ప్రభాత వార్త :
కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇన్విజిలేటర్ కు తగిన సూచనలు, సలహాల తో పాటుగా మాస్ కాపీంగ్ ను జరుగకుండా చూడాలన్నారు.



# కరీంనగర్ వార్త

## పల్లె పకృతి వనంను సందర్శించిన ఎంపీడీఓ

మానకొండూర్, ప్రభాతవార్త :
మండలంలోని వెల్ది గ్రామ పల్లె ప్రకృతి వనాన్ని మానకొండూరు ఎంపీడీవో వరలక్ష్మి సందర్శించారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండల పరిషత్



అభివృద్ధి అధికారి వి. వి వరలక్ష్మి ,మండల పంచాయతీ అధికారి సతీష్ రావు, సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయి కుమార్, గ్రామ నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్ , పల్లె ప్రకృతి వనంను సందర్శించగా పల్లె ప్రకృతి వనంలో ఆకుపచ్చని చెట్లతో ఆలాధకరమైన వాతావరణం, వివిధ రకాల మొక్కలు, పండ్ల చెట్లు దర్శనమిచ్చాయి. దీంతో అధికారులు ప్రజాప్రతినిధులు పల్లె ప్రకృతి వనం చాలా బాగుందని ఫీల్డ్ అసిస్టెంట్ ధర్మేందర్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు మొదటి రోజు ప్రశాంతం.. ఎంఈఓ డి.శ్రీనివాస్

మానకొండూర్,ప్రభాతవార్త:
మానకొండూరు మండలంలో జరిగిన పదవ తరగతి పరీక్షలు శనివారం మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిందని మానకొండూరు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. మండలంలో కొండపలకల 89, మోడల్ స్కూల్లో 227, మానకొండూరు బాలుర 247 మంది విద్యార్థులు తెలుగు,ఉర్దూ పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

## హుజురాబాద్ ప్రభుత్వ దవాఖానాలో ప్రత్యేక వైద్య శిబిరం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో శనివారం ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా పలువురికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఈ కార్యక్రమంలో 186 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 41 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం హెచ్ డాక్టర్ చందు మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా గర్భాశయ క్యాన్సర్ కు ముందస్తు నివారణగా హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, సిహెచ్ఓ సదానందం, చెల్పూర్ వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, డాక్టర్ మహమ్మద్ హరీష్, కంటి వైద్యులు డాక్టర్ సౌమ్య, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సాయిదీప్, కీళ్లు, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రాజరెడ్డి, డాక్టర్ భరద్వాజ్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ బి. కిరణ్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ పాల్గొన్నారు.



## ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు.....

### ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



తెలిపారు.పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాలకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పనులు చేపడుతున్నట్లు ఆలయానికి రంగులు వేస్తున్నట్లు తెలిపారు.ఈనెల 25 వ తారీకు నుండి ప్రారంభమై ఏప్రిల్ ఆరవ తారీకు ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్ ధర్మకర్తలు పరమేష్, కిరణ్, రామ్ రెడ్డి, నారాయణరెడ్డి ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## లోక కవి అందెశ్రీ ఉగాది పురస్కారం అందుకున్న జక్కు కృష్ణమూర్తి గౌడ్...

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, ఉపాధ్యాయుడు, గాయకుడు జక్కు కృష్ణమూర్తి గౌడ్ లోక కవి అందెశ్రీ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. వెన్నెల సాహితీ సంగమం సిద్దిపేట



వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది కవిసమ్మేళనంలో "పరుల శ్రేయస్సుకు శ్రీ పరాభవ నామ వత్సరం" శీర్షిక పేరుతో రచించి కవితా గానాన్ని ఆలపించినందుకు ఈ పురస్కారం అందజేయబడింది.ముఖ్య అతిథి కవి, రచయిత మరియు జర్నలిస్ట్ కోడెం పవన్ కుమార్, విశిష్ట అతిథి సొప్పదండి విద్యాసాగర్, కొండి మల్లారెడ్డి, వెన్నెల సాహితీ సంగమం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వంగర నరసింహ రెడ్డి, పర్కపెల్లి యాదగిరి చేతులమీదుగా జక్కు కృష్ణమూర్తి గౌడ్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## హుజూరాబాద్ 13వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ పర్యటన

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని శనివారం 13వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. చైర్ పర్సన్ హోదాలో మొదటిసారి వార్డుకు విచ్చేసిన ఆమెకు స్థానిక కౌన్సిలర్ సందమల్ల పుణ్యబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ పర్యటనలో భాగంగా కౌన్సిలర్ పుణ్యబాబు, స్థానిక ప్రజలతో కలిసి చైర్ పర్సన్ ప్రతి గల్లీని కాలినడకన సందర్శించారు. వార్డులో నెలకొన్న పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య లోపం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు, రోడ్ల నిర్వహణ తదితర అంశాలపై స్థానికులు విన్నవించారు. వార్డు పరిస్థితిని స్వయంగా గమనించిన చైర్ పర్సన్ సుహాసిని వెంటనే స్పందించారు. అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలను త్వరితగతిన క్లీన్ చేయాలని, పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహించరాదని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. వార్డు అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## కమలాపూర్ మండలంలో ప్రశాంతత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు..

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్, కమలాపూర్ నందు 270 మంది విద్యార్థులు పరీక్షకు



హాజరయ్యారు. జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్, కమలాపూర్ నందు 230 మంది విద్యార్థులకు గాను 228 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు. జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ శనిగరం నందు 94 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అని ఎంఈఓ కే శ్రీధర్ తెలిపాడు.పరీక్ష ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగినది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రాల్లోకి సిబ్బంది అనుమతించారు. ఈ సందర్భంగా సిఐ నవీన్ మాట్లాడుతూ పరీక్షలు రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపాడు. కమలాపూర్ మండలంలో మూడు పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నాడు.పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరంలో ఉన్న షాపులను మూసివేయించడం జరిగిందన్నాడు. మూడు సెంటర్ల వద్ద ప్రశాంతత వాతావరణం లో విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు సిఐ తెలిపాడు. విద్యార్థులు తమ పరీక్షలను సుస్థిరంగా, సుఖంగా రాసి, తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలని కోరుకుంటున్నామని సిఐ నవీన్ తెలిపారు.

## శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

శివసాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెని ఎండి ఆదేశాల మేరకు సీనియర్ డైరెక్టర్ నాగుల కమల,షేర్ హోల్డర్ నాగుల శ్రీధర్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులు తమ అమూల్యమైన సందేశాలను తెలియజేశారు.అనంతరం మహిళలు అందరూ కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా వచ్చిన



అతిథులను సన్మానించడం జరిగింది. మహిళలు అందరు కలిసి శివసాయి సొసైటీ స్థాపించిన ఎండి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమెన్స్ ప్రొటెక్షన్ గంద్ర రేఖ,శివసాయి కంపెనీ ఎంప్లాయిస్ ఎస్ డి ఎస్ సూత్రపు భాగ్య,ఎక్కటి సంజీవరెడ్డి, ఎమ్ ఎస్ ఆరె రమేష్ రెడ్డి,బామాండ్లపల్లి మధుకర్,ఎలగొండ సాయిప్రియ, కొలుగురి సరోజ, కొలుగురి విష్ణుమూర్తి, కొలుగురి వరలక్ష్మి ్మ, కందికొండ మొగిలి,సప్పి తిరుపతి, సప్పిరజిత, గ్రూప్ మెంబెర్లు , న్యూ మెంబెర్లు విమల, వజ్రమ్మ, రేణుక, కవిత,నవ్య నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

## ఆదర్శ రైతు ఈ 84ఏళ్ల వృద్ధుడు..

### శాస్త్ర, సాంకేతిక రోజులివి..

### అయిన తన సనాతన వ్యవసాయ ధర్మం ఇది..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

సమాజంలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం భూమండలం నుండి చంద్రమండలం వరకు ప్రపంచాన్ని చుట్టివస్తున్న రోజులివి. అయినప్పటికి 84సంవత్సరాల వృద్ధ రైతు తనదైన సనాతన వ్యవసాయ పద్ధతిలో తనకున్న 10గుంటల వ్యవసాయ భూమిలో కూరగాయ పంటలు పండిస్తూ.. ఆ పంటలకు నయాపైస ఖర్చు లేకుండా తనరెక్కల కష్టాన్ని ఇంధనంగా మార్చి యాతంతో.. మూడు గొలల లోతు బావి నుండి నీటిని తోడుతూ నాటి సనాతన వ్యవసాయ విధానాన్ని నేటికి అవలంభిస్తున్న వృద్ధ రైతు నేటి వ్యవసాయ రంగానికి, నేటి యువతరానికి ఈ రైతు గిరవేని కొమురయ్య నిలువెత్తు ఆదర్శం. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన 84సంవత్సరాల వృద్ధ రైతు గిరవేన కొమురయ్య గత పాతిక సంవత్సరాలుగా కుటుంబ ఆర్థిక పరిస్థితులు చిన్నబిన్నం కావడంతో తనకున్న 10గుంటల వ్యవసాయ భూమిలో వ్యవసాయం చేస్తూ.. ఎలాంటి కరెంట్ మోటర్లు కానీ, నాటి ఎద్దుల మోటకొట్టే విధానం కానీ, ఇతర నీరు ఎత్తిపోతల విధానం కానీ లేకుండా యాతంతో నీటిని తొడుతూ తనదైన గ్రాటివిటీ మెతడ్ ద్వారా (సనాతన వ్యవసాయాన్ని కొనసాగిస్తు), అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. వ్యవసాయ రంగంలో నేడు ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నప్పటికి పూరాతన పద్ధతిలో పంటలకు నీరు అందించే విధానాన్ని ఇప్పటికి గిరవేని కొమురయ్య రైతు అవలంబించడం ఆశమాషీ విషయం కాదు. తనకున్న ఆ కొద్దిపాటి భూమిలో పలు రకాల కూరగాయల మొక్కలను పెంచుతూ భూమిని సాగుచేసుకుంటున్నాడు. వాగు ఒడ్డుకు చిన్నపాటి బావి తవ్వుకుని రెండు కట్టెలు కట్టి ఒక్కో బకెట్ సహాయంతో లోపలికి పంపించి, ఆ నీటిని బయట ఉన్న పంట పొలానికి పారే విదంగా నీరు తోడడాన్ని తెలంగాణలో యాతంతో నీరు పోయడం అంటారు. ఏనాడు ఇంట్లో విరామ సమాయాన్ని వృదా చేయకుండా ఎవరిపై ఆధారపడకుండా తన రెక్కల కష్టాన్ని నమ్ముకుని వృద్దాప్యంలో శారీరక శ్రమకు బయపడకుండా 365రోజులు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ కూరగాయ పంటలు పండిస్తూ కుటుంబాన్ని సాకుతున్నాడు. ఇలా శ్రమించడం వలన తన ఆరోగ్యం ఎలాంటి రోగాల భారిన పడకుండా ఇలా ఉన్నానని, కొమురయ్య ప్రభాతవార్తకు తెలిపారు. ప్రతి మనిషి శారీర శ్రమ పాలుపడితే శరీరం నుండి చెమట బయటకు వెలితే ఎలాంటి రోగాల భారిన పడరని, నేటి యువతరం శ్రమించి పనిచేసినప్పుడే వారి ఆరోగ్యాలు వారి చేతిలో ఉంటాయని నేటి యువతకు కొమురయ్య హితబోద చేసారు.



## రంజాన్ మత సామరస్యానికి ప్రతీక...నియోజక వర్గ ఇంఛార్జి ప్రణవ్.

వీణవంక, ప్రభాత వార్త :

రంజాన్ పండుగా మత సామరస్యానికి ప్రతీక అని హుజురాబాద్ కాంగ్రెస్ నియోజక వర్గ ఇంఛార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శనివారం వీణ వంక మండలం కేంద్రం లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ తన స్వగృహంలో ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు.దీనికి ముఖ్య అతిథులుగా నియోజక వర్గ ఇంఛార్జి ఒడితల ప్రణవ్,స్థానిక ఎస్సై ఆవుల తిరుపతి,కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,ముస్లిం మత పెద్దలు ఇఫ్తారు విందు ను స్వీకరించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రపంచ మానవాళి మనుగడ తో పాటు సామరస్యానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్,మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి జడల శ్రీకాంత్,మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్,కామిడి శ్రీపతి రెడ్డి,రషీద్,ఆలయ ధర్మ కర్త మధుకర్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నేతలు కార్య కర్తలు పాల్గొన్నారు



# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు

**-పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి గొప్ప ఊరట**
**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 238 మంది ముఖ్యమంత్రి సహాయనిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) లబ్దిదారులకు 75,88,000 రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఊరట కలిగిస్తుందని తెలిపారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలనే సదుద్దేశంతో గతంలో స్వర్గీయ ఎన్.టి.రామారావు 2 రూపాయలకే రేషన్ బియ్యం పథకం ప్రవేశపెడితే, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధనికులతో సమానంగా పేదలు సన్న బియ్యంతో భోజనం చేయాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకాన్ని



ప్రవేశపెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల పైచిలుకు అభివృద్ధి పనులు మంజూరు కావడం అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తూ, నియోజకవర్గంలో అవినీతి లేని పాలన సాగిస్తున్నానని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని, అక్కడ నవజాతి శిశు కేంద్రం, కంటి వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా అందుతున్నాయని వెల్లడించారు. భవిష్యత్తులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెస్తామని, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం, రైతులకు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ అందించడం వంటివి కాంగ్రెస్ పాలనలో విజయవంతంగా సాగుతున్నాయని వివరించారు. నియోజకవర్గంలో బస్సు డిపోను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు నుగ్గిళ్ల మల్లయ్య, బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సోదరభావానికి నిదర్శనం.. ఇఫ్తార్ విందు

**-ఎమ్మెల్యే విజయరమణారావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించే ఇఫ్తార్ విందులు సమాజంలో సోదరభావాన్ని, పరస్పర గౌరవాన్ని పెంపొందించే మంచి సంప్రదాయమని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపం లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ఉపవాసం ముగించిన ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మశుద్ధి, సేవాభావం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మత భేదాలు లేకుండా అందరూ కలిసి ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమాజంలో ఐక్యత బలపడుతుందని తెలిపారు. పేదలకు సహాయం చేయడం, అవసరమైన వారికి చేయూత అందించడం రంజాన్ మాసం ఇచ్చే ప్రధాన సందేశమని పేర్కొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపిన



ఎమ్మెల్యే, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం మత పెద్దలు, నాయకులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ నాయకులు శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, పన్నాల రాములు, సంతోష్ రావు, అమీర్ శెట్టి రాజలింగం, తిరుపతి, ముస్లిం మత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సేవల నిర్వహణ భేష్

**రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సహీద్ మసూద్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లిలో పర్యవేక్షి ంచిన రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఆర్.డి.ఎమ్.ఏ) సహీద్ మసూద్ మున్సిపల్ సేవలపై ప్రశంసలు కురిపించారు. 32వ వార్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించిన ఆయన, అనంతరం మినీ ట్యాంక్ బండ్ మరియు చందపల్లి నర్సరీని సందర్శించారు. పెద్దపల్లి పట్టణంలో శానిటేషన్ పనులు మెరుగ్గా ఉన్నాయని, ట్యాంక్ బండ్ అద్భుతంగా ఉందని, నర్సరీలో మొక్కల నిర్వహణ బాగుందని కితాబిచ్చారు. పట్టణ ప్రజలందరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పనితీరును ఆయన అభినందించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య సహీద్ మసూద్‌ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు తిర్రి లత రాజు, పెంజర్ల రాకేష్, నాంసాని శ్రీనివాస్, మేనేజర్ లింగయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, అకౌంటెంట్ నాగవేణి, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## టెన్త్ వార్షిక సమరం ప్రారంభం

**కట్టుదిట్టమైన భద్రత మధ్య పరీక్షలు షురూ**



**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం అత్యంత ప్రశాంతంగా ప్రారంభమ య్యాయి. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగిన ఈ పరీక్షల కోసం విద్యార్థులు నిర్ణీత సమయానికే కేంద్రాలకు చేరుకున్నారు. ఏప్రిల్ 16వ తేదీ వరకు కొనసాగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు, పర్యవేక్షకులు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర నిషేధిత వస్తువులు లోపలికి వెళ్లకుండా కఠిన చర్యలు తీసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతను కల్పించింది. అధికారులు సమన్వయంతో వ్యవహరించడం వల్ల మొదటి రోజు పరీక్ష సజావుగా ముగిసింది. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మోలిక వసతులను కూడా కల్పించామని అధికారులు వెల్లడించారు. నిబంధనల ప్రకారం పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. మొత్తానికి జూలపల్లిలో పదవ తరగతి పరీక్షల మొదటి రోజు విజయవంతంగా ముగియడంతో అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే తరహా క్రమశిక్షణను కొనసాగిస్తామని విద్యాశాఖ స్పష్టం చేసింది.

# పెద్దపల్లి వార్త

## మొక్కల సంరక్షణతోనే పచ్చని గ్రామం సాధ్యం

**పెద్దకల్వల సర్పంచ్ నర్ల కనకమ్మ పోలాజు**



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** మొక్కల సంరక్షణతోనే పచ్చని గ్రామం సాధ్యమని పెద్దకల్వల సర్పంచ్ నర్ల కనకమ్మ పోలాజు పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ఆమె తన పాలకవర్గంతో కలిసి గ్రామంలోని నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ నిర్వహణ, మొక్కల పెంపకం తీరుతెన్నులను ఆమె పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. నర్సరీని సందర్శించిన సందర్భంగా ఆమె మొక్కల ఎదుగుదల మరియు నిర్వహణపై అధికారులతో చర్చించారు. మొక్కలకు సకాలంలో నీరు అందించాలని, ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద మొక్కలు నాటేలా ప్రజలను ప్రోత్సహించాలని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షి ంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరస లక్ష్మి శంకర్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, వార్డు సభ్యులు, ఫీల్డ్ ఆఫీసర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలో ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు సాగాయి. శనివారం ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 16 తో ముగుస్తాయి. పరీక్షా కేంద్రాల వద్ద కు విద్యార్థులు సమయానికి చేరుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు, పర్యవేక్షకులు తనిఖీలు నిర్వహించి లోపలికి అనుమతించారు. విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు లేదా నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అధికారులు కఠినంగా తనిఖీలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల వద్ద తల్లిదండ్రులు తమ పిల్లలకు ధైర్యం చెప్పి లోపలికి పంపించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు విద్యాశాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదు. పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు.

## నర్సరీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

**మూలసాల గ్రామ సర్పంచ్ జూపాక శ్వేత**



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** నర్సరీ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని మూలసాల గ్రామ సర్పంచ్ జూపాక శ్వేత అన్నారు. మండలంలోని మూలసాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆమె తన పాలకవర్గంతో కలిసి నర్సరీని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) పనులను సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలందరికీ అన్ని రకాల వసతులు కల్పించేలా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవేణి అశోక్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

# నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త:

మండలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకుచొప్పదండి మండల కేంద్రంలో వివిధ కార్యక్రమాల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు మండల ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల వారీగా మంజూరైన ఉపాధి హామీ సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాలను తొందరగా పూర్తి చేయాలని కోరారు. రాబోవు



రోజుల్లో కూడా మండలానికి అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండలంలోని 60 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి శ్రీ/షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్ కనుమల్ల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యాం కుమార్ ఒలుగొత్తుల సురేష్ గుర్రం రాజేందర్ రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారునాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నూతనకార్యవర్గ ప్రమాణ స్వీకారం

రామడుగు ప్రభాతవార్త :



మండల ఆర్ఎంపి, పి ఎంపి అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు స ఆర్ ఎంపి సంఘభవనం అధ్యక్షుడు గా మిట్టపెల్లి బాబ్జి,ప్రధానకార్యదర్శి గా రమణ, కోశాధికారిగా నాగరాజు , కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. జోనల్ అధ్యక్షులు డి.మనోహార్ ,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాసం రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి చెన్నమాధ వునినర్సింహారాజు ,జిల్లా కోశాధికారి సంపత్,జోనల్ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, సమ్మిరెడ్డి,లక్ష్మణ్ గౌడ్ ,దూడం శ్రీనివాస్ ,సత్యనారాయఏర్రా మల్లేశం.జోనల్ జిల్లా ఆర్ ఎంపి సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందగలరని తెలిపారు. ప్రస్తుతం కందులు క్వింటాలకు 8000 రూపాయల చొప్పున చొప్పదండి సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కుఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ చొప్పదండిలో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చైర్మన్ కొత్తూరు మహేష్ ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్ చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లురి సరిత, ఉపాధ్యక్షురాలు పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ కౌన్సిలర్లు గుర్రం రాజేందర్‌రెడ్డి కొట్టే సునీత అశోక్, గుర్రం సుజిత్, కునమల్ల రాజశేఖర్, పిట్టల వెంకటేష్, ఒలుగొత్తుల సురేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి మార్కుఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వర్ చొప్పదండి సహకార సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి సిబ్బంది రమణారెడ్డి,శంబయ్య, మోహన్ లు పాల్గొన్నారు



## ఏకాగ్రత ఉంటే విద్యార్థులకు విజయం బానిస అవుతుంది

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మల్లయ్య

చొప్పదండి ప్రభాతవార్త:



విద్యార్థులు ఏకాగ్రతతో పుస్తక పఠనం చేస్తే విజయం బానిస అవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ సత్తు మల్లయ్య అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ తమ్మిడి కనకరాజు అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల దినోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యార్థులు విద్యార్థి దశలోనే విద్యారంగంలో రాణించేలా ఏకాగ్రతను సాధించుకోవాలని సూచించారు చరవాణీలకు విద్యార్థులు అలవాటు కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా సహకరిస్తేనే తమ పిల్లల భవిష్యత్తుకు పునాదులు పడతాయని అన్నారు నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విద్యారంగంలో రాణించాలని సూచించారు గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆర్నకొండలో అక్షయ పాఠశాలను నిర్వహించడం అర్హనీయమని యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో తస్మా తెలంగాణ రాష్ట్ర అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు ప్రిన్సిపాల్ తమ్మిడి శ్రీమతి ఆర్నకొండ గ్రామ సర్పంచ్ వడ్లూరి లక్ష్మీ శ్రీ భూమయ్య ఉపసర్పంచ్ అనిల్ రెడ్డి సంఘం నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి ట్రస్మా నాయకులుసురేందర్ తదితరులు పాల్గొన్నారు

## గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల అధికారులు ఆధ్వర్యంలో మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు 2026 సంవత్సరం జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం రూరల్ సోమన్ పల్లి గ్రామంలో శనివారం 99 తెల్ల జాతి పశువులకు 113 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ క్రిమి సూక్ష్మ క్రిజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు పలు సూచనలు అందజేశారు పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు నరేష్ జ్యోతి ఆఫీస్ సబార్డినేట్స్ రాములు వెంకటమ్మ గంగయ్య రాజు గ్రామ సర్పంచ్ చెవుల గంగన్న ఉప సర్పంచ్ గోనె మల్లేష్ వార్డ్ మెంబర్ నీలం అశోక్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ఎమ్మెల్యే

### మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



మహిళలు అన్ని రంగాల్లో రాణించి రాజకీయ, ఆర్థిక శక్తిగా ఎదగాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామ స్వశక్తి సంఘం మహిళలు శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగాధర ప్రజా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో అదనపు స్వశక్తి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. తాము కోరగానే స్వశక్తి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు మహిళల కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యా రంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సిద్ధిస్తుంది

చొప్పదండి ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యారంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు సిద్ధిస్తుందని భూపాలపట్నం గ్రామ సర్పంచ్ మడిపల్లి సంజీవ్ అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే లో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థులకు చిన్నతనంలోనే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం అర్హనీయమని అన్నారు సెయింట్ మదర్ తెరిసా పాఠశాల ఉన్నత ప్రమాణాలను కలిగి విద్యారంగంలో రాణిస్తుందని అన్నారు పాఠశాలలో అన్ని రకాల సంస్కృతులను విద్యార్థులకు పరిచయం చేస్తూ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి శాతవాహన యూనివర్సిటీ హెచ్ ఓ డి జోసఫ్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు క్షేత్రస్థాయి నుండి విద్యపై మక్కువ పెంచుకోవాలని అన్నారు ఫాదర్ థామస్ మాట్లాడుతూ తమ వరంగల్ డయాసిస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాసంస్థలలో అత్యున్నత ప్రమాణాలను అందిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు ఫాదర్ కరస్పాండెంట్ నాగోతు వినోద్ కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో అన్ని రకాల సంస్కృతులను పద్ధతులను విద్యార్థులకు పరిచయం చేస్తున్నామని అన్నారు ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉంటారని పేర్కొన్నారు అన్ని రకాల వసతులను విద్యార్థులకు కల్పిస్తున్నామని తెలిపారు. ఉప సర్పంచ్ నరేష్ గౌడ్ బోధన బోధనేతర సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థులు ప్రముఖులు పాల్గొన్నారు



# రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి మార్చి14: ప్రభాత వార్త

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతును రాజుగా చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి రామన్నపేట డి 4 కాలువ, చందుర్తి ప్రాజెక్ట్, మల్యాల పంపు హౌస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగారైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూరైతులకు సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నారు.శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా వేములవాడ నియోజకవర్గనికి నీరు విడుదల అయ్యాయన్నారు వేసవి లో రైతులకు సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నమన్నారు. అధికారులతో కలిసి పలు కాలువలో సందర్శించడం జరిగిందని,రామన్నపేట గ్రామంలో గతంలో తెగిపోయిన కాలువను పరిశీలించమన్నారు.రామన్నపేట గ్రామంలో చందుర్తి ప్రాజెక్టు నుంచి వచ్చే డి4 కుడి కాలువ పరిశీలించి మరమ్మతులకు 21 లక్షల నిధులు మంజూరు చేసామన్నారు.రెండు రోజుల్లో కాలువ మరమ్మతుల పనులు ప్రారంభం అవుతాయన్నారు.కాలువ మరమ్మత్తు చేయడం వల్ల



చందుర్తి మండలం లోని తిమ్మాపూర్ రామన్నపేట ఆశిరెడ్డిపల్లి గ్రామాల రైతులకు మేలు జరుగుతుందన్నారు.ఈ కాలువ ద్వారా నీటిని అశిరెడ్డి పల్లి గ్రామంలోని కొచ్చేరువు వరకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.గతంలో 1995 కొచ్చేరువుకు గండిపడే సందర్భంలో 43 లక్షలతో మరమ్మత్తులు చేపించడం జరిగిందని,చందుర్తి మండల పరిధిలో కొచ్చేరువు, ఎర్ర చెరువు పటేల్ చెరువులో, బండపల్లి, ఎన్గల్, జోగాపూర్ చెరువులలోనీళ్ల ఉంటే చందుర్తి మండలం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి వచ్చే నీరు ఒక మోటార్ మరమ్మత్తులు చేయడం వల్ల నీరు కొంత ఆలస్యంగా వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు న్యాత నవీన్, బొజ్జ మల్లేశం, పులి సత్యం గౌడ్, గొట్టే ప్రభాకర్, దొంగరి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసాన్ని పవిత్రతతో జరుపుకోవడం అభినందనీయం

## ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ప్రభాతవార్త:



రంజాన్ మాసాన్ని ముస్లింలు పవిత్రతతో జరుపుకోవడం అభినందనీయమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు,రంజాన్ మాసం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో గ్రామ సర్పంచి పులి సత్యం గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక మసీదులో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు, ప్రభుత్వ విప్ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రంజాన్ మాసం సమానత్వం, పరస్పర సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు..తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమా నంగా గౌరవిస్తుందన్నారు, రంజాన్ మాసంలో ముస్లింలు పవిత్రతతో ఉప వాసం ఉండటం అభినందనీయమన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు గొట్టే ప్రభాకర్, దారం చంద్రం, నాగుల శంకర్ గౌడ్, బొజ్జ మల్లేశం, సంతపురి బాలు, ఈసారి శీను, అంజయ్య ముస్లిం పెద్దలు ఎండి,బాబు, జాకీర్, ఎండి సలీం, పారుక్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి ప్రభాతవార్త :**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఎల్లంపల్లి గోదావరి జలాలు రుద్రంగి గ్రామానికి చేరుకున్న సందర్భముగా ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు చేసి వెంకటేశ్వర్ల స్వామికి కొబ్బరి కాయలు కోట్టారు. అనంతరం నాగారాం చెరువుకి వెళ్ళే నీరు ప్రవహించే కాలువను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఎవరు అధైర్య పడవద్దని పంట పొలాలు ఎండిపోకుండా చూసుకునే భాద్యత నాది అన్నారు. ఈ మంగళవారం వరకు 24 గంటలు కాలువ ద్వారా సాగు నీరు వస్తుందని తెలిపారు. సమయానికి నీళ్ళు వచ్చాయంటు రైతులు ఆనందం వ్యక్తం చేస్తు ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపారు. దివంగత వైఎస్సార్ హాయాంలోనే ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. అనాడు వైఎస్సార్ అయితే నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా ప్రభుత్వం మేలు చేస్తుందని తెలిపారు. పంప్ హౌస్ లో మోటర్ల సాంకేతిక లోపం వల్ల కొద్ది రోజులు నీటి విడుదల ఆలస్యమైందని, ఇపుడు వచ్చె నీటిని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. ఆది శ్రీనివాస్ వెంట అధికారులు, నాయకులు, రైతులు ఉన్నారు.

## నిజాయితీకి నిదర్శనం...

# శానిటేషన్ కార్మికురాలు నాగమణికి ఘన సత్కారం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శానిటేషన్ కార్మికురాలు డబ్బు నాగమణి నిజాయితీకి నిదర్శనంగా నిలిచారు. వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన భక్తుడు రేసు సతీష్ స్వామివారి దర్శనానికి వచ్చిన సమయంలో రూ.8లక్షలు విలువజేసే సుమారు 4 తులాల బంగారు బ్రాస్లెట్ పోగొట్టుకున్నారు. ఆలయంలో శానిటేషన్ పనులు చేస్తున్న నాగమణి ఆ బ్రాస్లెట్‌ను గుర్తించి వెంటనే అధికారులకు అప్పగించారు. అధికారులు భక్తుడు రేసు సతీష్‌ను సంప్రదించి, సదరు బ్రాస్లెట్‌ను తిరిగి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి నాగమణి సేవలను ప్రశంసిస్తూ ఆమెను ఘనంగా సత్కరించారు. ఆలయం తరుపున ఒక చీరను అందజేయడంతోపాటు ఈవో రమాదేవి వ్యక్తిగతంగా మరో చీరను బహుకరించి అభినందించారు. గత కొంత కాలంగా నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న నాగమణి వంటి సిబ్బంది ఆలయానికి గర్వకారణమని ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామివారిని

# దర్శించుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి అర్చకులు వేద మంత్రోచ్ఛరణలు, స్వస్తి వచనాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మండపంలో వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో రమాదేవి ఎమ్మెల్యేకు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులున్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో శనివారం పదవ తరగతి వార్షిక పరీక్షలు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 199 మంది విద్యార్థులకు 198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. తహశీల్దార్ పుష్పలత, ఎంఈవో రామకృష్ణ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో విద్యార్థులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, వెలుతురు వంటి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వారు తెలిపారు..

## అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం బండపల్లి రెండవ అంగన్వాడి కేంద్రంలో చిన్నారి విద్మహి జన్మదిన వేడుకలను శనివారం నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కోసి వేడుకలను నిర్వహించారు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు బుర్ర రేణుక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు జన్మదిన వేడు కలను, అక్షరభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందన్నారు, అలాగే ఆరోగ్యలక్ష్మి ద్వారా గర్భిణీలకు బాలింతలకు భోజనాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు, అంగన్వాడి కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పర్శరాములు అంగన్వాడి ఉపాధ్యాయులు న్యాత పద్మ, గసికంటి రేణుక ఆశా కార్యకర్త రమణ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనానికి నిధుల మంజూరు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరైనట్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పల్లి మక్త గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం ఉపాధి హామీ పథకం ద్వార రూ. 20 లక్షలు నిధులు మంజూరు అయ్యాయి అన్నారు. పంచాయతీ భవన నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణం పనులు ప్రారంభమయ్యేలా కృషి చేస్తామన్నారు.

# మంథనిలో ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్న రేషన్ డీలర్లు

### -పట్టించుకోని అధికారులు

మంథని రూరల్ ప్రభాతవార్త ;

మంథని పట్టణంలోని రేషన్ డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ యదేచ్చగా పేదలకు అందించాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. పట్టణంలోని కొంతమంది డీలర్లు తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని తమకు ఎవరు అడ్డు వస్తారు తమను ఎవరు ఏం చేస్తారు అనే ధీమాతో రేషన్ బియ్యాన్ని పేదలకు అందించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. రేషన్ బియ్యం కోసం వచ్చే వారిని బెదిరిస్తూ వారికి ఇతర కిరాణా సామాగ్రిని అప్పగించి వారి వేలిముద్ర ద్వారా బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసిన వారు



పట్టించు కోకపోవడం విచారకరం. పట్టణంలోని కొంతమంది రేషన్ డీలర్లు ఇతర డీలర్లను బెదిరించి వారి వద్దకు వచ్చే లబ్ధిదారులను తమ షాపులకు వచ్చే విధంగా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మంథని పట్టణంలో రాజకీయ అండతో రేషన్ షాపులు నడిపిస్తున్న వివారణ జరిపి రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా లబ్ధిదారులకే అందే విధంగా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



మంథని వార్త

## క్యాన్సర్‌తో బాధపడుతున్న ఉపాధ్యాయున్నీ పరామర్శించిన పిఆర్టియు రాష్ట్ర కన్వీనర్

మంథని ప్రభాతవార్త:



క్యాన్సర్ వ్యాధితో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ముత్తారం మండల ఉపాధ్యాయుడు కాను గంటి అంజయ్యను శనివారం పిఆర్టియు రాష్ట్ర పునర్నిర్మాణ కమిటీ కన్వీనర్ కర్రు సురేష్ పరామర్శించారు. క్లిష్ట సమయాల్లో మనోధైర్యమే మనలను కాపాడుతుందని, అధైర్య పడవద్దని ఉపాధ్యాయ లోకం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అంజయ్యకు మనోధైర్యం కల్పించారు. కాగా కానుగంటి అంజయ్య విషయంలో వెంటనే స్పందించి మెరుగైన వైద్యం అందుటకు చొరవ తీసుకుంటున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు .అంజయ్య పూర్తి స్థాయిలో కోలుకునే వరకు ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని మంత్రి శ్రీధర్ బాబును పిఆర్టియు పునర్ నిర్మాణ కమిటీ పక్షాన కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అందరి పూజలు, ఆశీస్సులతో ఆ దేవుడి దయతో త్వరలోనే అంజయ్య పూర్తిగా కోలుకోవాలని ఆయన కోరారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి
### యువతకు పోలీసుల సూచనలు

మంథనిరూరల్ ప్రభాతవార్త :



మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని మంథని పోలీసులు నిర్వహించారు. శనివారం మంథని పట్టణంలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ప్రవచనకర్త నాయక్ మహారాజ్, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో మంథని ఎస్ఐ రమేష్ అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే వ్యక్తిగత జీవితం మాత్రమే కాదు, భవిష్యత్తు కూడా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, చదువులో మెరుగైన ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం, శక్తిని క్రీడలు, చదువు మరియు సమాజ అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ వయసులో ఉన్న శారీరక, మానసిక శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో యువతే ఎక్కువగా బాధితులవుతున్నారని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో 60 నుండి 70 శాతం వరకు యువకులే ఉంటారని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారును నడిపేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, పోలీస్ సిబ్బంది మరియు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణం... కమనీయం...

### లక్కారం కోదండ రామాలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు
### జయజయధ్వానాలతో మార్మోగిన కోదండ రామాలయం
### స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పునీతులైన భక్తులు



**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం లక్కారం కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం అత్యంత ఆధ్యాత్మిక వైభవంతో కన్నుల పండువగా జరిగాయి. రామాలయ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమోళి ఆధ్వర్యంలో ఈ వేడుకను భక్తిపూర్వకంగా నిర్వహించారు. వేద పండితుడు శ్రీనివాస చారి వేద మంత్రోచ్ఛారణల మధ్య శాంతి కళ్యాణం, హోమం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. ఈ పవిత్ర ఘట్టాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరాగా, ఆలయ ప్రాంగణం భక్తి గీతాలు, జయజయధ్వానాలతో మార్మోగింది. స్వామివారి కళ్యాణాన్ని తిలకించి భక్తులు పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజు రెడ్డి, ఉప సర్పంచ్ రాజ్‌కుమార్, మాదసి రమేష్, సారయ్య, మధునయ్య, రాజ బాబు, రవి, బుచ్చయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# చీకటిలో చిరుదివ్వే లక్షల కళ్లలో వెలుగు నింపిన లయన్స్ విజన్ కేర్ మహాసేవ

మంథని ప్రభాతవార్త ;

పేదరికం, నిరక్ష్యరాస్యత, వృద్ధాప్యం కలిసి చీకటిగా మారిన అనేక జీవితాల్లో వెలుగులు నింపుతూ లయన్స్ క్లబ్ విజన్ కేర్ నిజమైన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. కన్నబిడ్డలే పట్టించుకోని పరిస్థితుల్లో చూపు మందగించి నిత్యజీవితానికి ఇబ్బందులు పడుతున్న పేద వృద్ధుల జీవితాల్లో ఆశాకిరణంగా మారింది ఈ సేవా యజ్ఞం. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన 16 మంది నేత్ర వైద్య సహాయకులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తొలి తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేసిన అనుభవంతో ఈ మహత్తర సేవలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పరిధిలో శస్త్రచికిత్సలు నిలిచిపోవడంతో బాధితుల ఆవేదన చూసి ఎలాగైనా చూపు ఇవ్వాలి" అనే సంకల్పంతో ప్రారంభమైన ఈ ప్రయాణం నేడు లక్షలాది మందికి జీవన వెలుగులు పంచుతోంది. 2021లో నేత్రవైద్య సహాయకులు పూదరి దత్తాగౌడ్ వ్యవస్థాపక అధ్యక్షులుగా, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జీ సహకారంతో సంస్థ స్థాపించబడింది. క్లబ్ ఏర్పాటు నుంచి విస్తరణ వరకు కట్కూరిసత్యనారాయణ కీలక పాత్ర పోషించారు. సేవే లక్ష్యంగా, లాభాపేక్ష లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ విశేష సేవలు అందిస్తున్నారు. ఈ సేవలను చల్మెడ కళాశాల సన్మానించడం విశేషం



లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు అంధత్వాన్ని తగ్గించడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఇచ్చిన సైట్ ఫస్ట్" నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని లయన్స్ క్లబ్ విజన్ కేర్ ను 2021లో స్థాపించామని నేత్రవైద్య సహాయకులు, వ్యవస్థాపక అధ్యక్షులు పూదరి దత్తాగౌడ్ తెలిపారు. నెలకు సగటున 260 మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ పేదల కళ్లలో వెలుగు నింపుతున్నామని చెప్పారు. రోగులకు ఉచిత రవాణా, భోజన వసతులు కల్పిస్తూ ఎలాంటి ఆర్థిక భారం లేకుండా సేవలు అందిస్తున్నామని వివరించారు. అంధత్వ సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడం, నివారించదగిన అంధత్వాన్ని తగ్గించడం, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన కంటి సంరక్షణ అందుబాటులో ఉండేలా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పూదరి దత్తాగౌడ్ స్పష్టం చేశారు.

## గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



రామగిరి ప్రభాతవార్త: గ్రామాభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అంది స్తామని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపం చాయతీ పాలకవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులను తీర్మానించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బాద్రపు ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పృస్న మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్

**రామగిరి ప్రభాతవార్త:** గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శనివారం రామగిరి మండలంలోనిచందనాపూర్ గ్రామంలో నూతనంగా సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ తో కలిసి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) కింద రూ.15 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి శ్రీధర్ బాబు చొరవతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సీసీ రోడ్ల సౌకర్యం కల్పించే దిశగా అడుగులు పడుతున్నాయని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ ఎల్లేరామ్మూర్తి, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ చీరాల మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, ఉపసర్పంచ్ రజిత రామ్ చందర్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హిందూ ద్రోహి తుంగతుర్తి ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులపై బూతు పదాలు వాడినందుకు క్షమాపణలు చెప్పాలని అఖిల బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం తాసిల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గాంధీభవన్లో 12వ తేదీన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణకు ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవి ప్రమాణ స్వీకారం జరిగిన సభలో బ్రాహ్మణులు మానకొండూరు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ బాపనోళ్ళు చదివిన మంత్రాల్లో లం కొడుకు లాంటి బూతు పదాలు పలికారు. ఈ సభలో అడ్లూరి లక్ష్మణ్ పొన్నం ప్రభాకర్ తదితర మంత్రులు పలువురు దళిత ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బహిరంగంగా వేదమంత్రాల అర్థం తెలుసుకోకుండా వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులను పరుష పదజాలంతో ఆయన మాట్లాడడం సరి కాదని అన్నారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ వేద ఆశీర్వచనం చేసి శతమానం భవతి లాంటి వేదవాక్కులు పలికిన బ్రాహ్మణులను వేదాలను కించపరిచే విధంగా మాట్లాడాన్ని ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సభలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు కూడా వింటూ ఉండగా ఇలాంటి పరుష పదాలు వాడిన వ్యక్తిని ఎవరు కూడా అడ్డుకోలేకపోవడం ఇది



హిందూ ధర్మం దౌర్భాగ్యం అని అన్నారు. ఏ మతంలో అయినా ఆశీస్సులు అందజేసేటప్పుడు తిట్ల పురాణం ఉండదని అన్ని మతాలు మంచినే బోధిస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి తాము వెనుకాడమని కరాకండిగా తెలిపారు. ప్రతి బ్రాహ్మణుడు లోకాసమస్తా సుఖినోభవంతు అందరూ బాగుండాలని ప్రతినిత్యం కోరుకుంటారని అలాంటి బ్రాహ్మణులను దుర్భాషలాడడం తుంగతుర్తి ఎమ్మెల్యేగా ఆ పదవికి ఆయన అనర్హుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మోతే ఉమాకాంత్ శర్మ, నాయకులు సిరిసిల్ల రాజేందర్ శర్మ, సురేష్ శర్మ, సంగనభట్ల గుండయ్య శర్మ మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, నేరెళ్ల శ్రీనివాస్ చారి, మెట్ల కిరణ్ భాస్కర్ శర్మ, కొత్తపల్లి శ్రీనివాస్ శర్మ గుండి శ్రీనివాస్ శర్మ, కొత్తపెల్లి రాజశేఖర్ , రుద్రాంగి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ రావు పేటలో వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

హాజరైన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం తిప్పన్నపేట శివారులోని గోపాల్ రావు పేట గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో శనివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో,అత్యంత వైభవంగా జరిగింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్!!ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయానికి చేరుకున్న ఆమె స్వామివారిని దర్శించుకుని,విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అతిథులను వేద మంత్రోచ్చారణల నడుమ శాలువాలతో ఘనంగా సత్కరించి,తీర్థ ప్రసాదాలను అందజేశారు.గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆంజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్, ప్రముఖ నాయకులు మహేశ్వరరావు, సిద్ధార్థ హరి, విజయరామ కృష్ణ బండారి, వెంకటేశ్వరరావుతో పాటు స్థానిక నాయకులు, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

# కోతుల నివారణకు పకడ్బందీ చర్యలు

మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్



**మంథని ప్రభాతవార్త** ; మంథని మున్సిపల్ పరిధిలోని ప్రజలు కోతుల ద్వారా ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరిత గతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం మంథని పట్టణంలో వివిధ ప్రాంతాల్లో కోతులను పట్టించి ఇతర ప్రాంతాలకు పంపించడానికి ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజలు కోతుల ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. కోతులు పట్టే వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసి వాటిని బంధించి సురక్షిత ప్రాంతాలకు సుదూర ప్రాంతాల్లో వదిలేయ నున్నట్లు ఆయన తెలిపారు. శనివారం ఒక్కరోజే మంథని పట్టణంలో 200 కోతులను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. కోతుల సమస్య ఉన్న వార్డుల వారు తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

# మస్జిద్ కు డిజిటల్ వాచ్ అందజేత

**రామగిరి ప్రభాతవార్త:** కమాన్ పూర్ మండలంలోని గుండారం మహమ్మదీయ మస్జిద్ కు డిజిటల్ వాచ్ ను రామగుండం చెందిన అఫ్రోజ్ ఖాన్ శనివారం అందజేశారు. రామగుండం కు చెందిన అఫ్రోజ్ ఖాన్, అస్లాం ఖాన్, అష్ఫఖ్ ఖాన్ ల తండ్రి అబ్దుల్ కలాం ఇటీవలే స్వర్గస్తులైనారు. ఆయన స్మారక అర్థం సుమారు 15 వేల రూపాయల విలువ గల డిజిటల్ వాచ్ ను ఆయన కుమారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత గురువు ఫెరోజ్ ఆలం సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, సర్వర్ ఖాన్, మదిన్ ఖాన్, అర్బాజ ఖాన్, అహ్మద్ తదితరులు ఉన్నారు.



# సారమ్మ మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

-ప్రజా సంఘాల నాయకులు, ఎరుకల హక్కుల సంఘం

-కాసర్ల గడ్డ బస్టాండ్ వద్ద ఆందోళన

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం గ్రామంలో సారమ్మ అనే మహిళ ఆత్మహత్య ఘటనపై శనివారం నిరసన జ్వాలలు ఎగిసాయి. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తుల వేధింపుల వల్లే సారమ్మ ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపిస్తూ ఎరుకల హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు, మంథని ప్రజా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డ చౌరస్తాలో నిరసన చేపట్టారు. సారమ్మ ఫోటోతో బస్టాండ్ వద్ద బైఠాయించి, మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. భూమి వివాదంలో మహిళను బూతులు తిట్టి వేధించడంతోనే ఆమె మనస్తాపానికి గురైందని, బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని వారు కోరారు. ఈ ఆందోళన నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా గోదావరిఖని ఏసిపి మడత రమేష్, మంథని సిఐ రాజు పర్యవేక్షణలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముత్తారం ఎసఐ ఎన్.రవికుమార్, ఆదేవిధంగా మంథని, రామగిరి, ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బంది ఈ బందోబస్తులో పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని విద్యార్థుల కోసం మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 403 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా, మొదటి రోజు 100 శాతం హాజరు నమోదైంది. ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు పరీక్ష ప్రారంభం కాగా అరగంట ముందుగానే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 230 మంది విద్యార్థులు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 173 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ అధికారులు సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగినట్లు మండల విద్యాధికారి చెరుకు రాజన్న తెలిపారు.

# ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సమయంలో వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రంజాన్ పర్వదినం పురస్కరించుకొని శనివారం ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఈ సందర్భముగా మాట్లాడుతూ ముస్లిం సోదరసోదరిమణులకు పవిత్ర పర్వదినం అయిన రంజాన్ పండుగకు ఈద్గా వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, సకాలములో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మెన్ జీనత్ పర్వీన్ మునిరొద్దీన్, స్థానిక కౌన్సిలర్ పంబలా సుజాత రాము, కౌన్సిలర్లు ఖాజా కమలుద్దీన్, మహమ్మద్ ఆయుబ్ ఖాన్, వాడికుద్దీన్ అన్సారీ మరియు అధికారులు ఎ ఈ లక్ష్మి మ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లత, రాము, వార్డు అధికారి సంతోష్ వర్క్ ఇన్స్పెక్టర్ రంజిత్ ఉన్నారు.

## జిల్లా కేంద్రంలో నేటి నుండి ఇంటర్ మూల్యాంకనం ప్రారంభం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియ 2026 మార్చి 15 ఆదివారం నుండి ప్రారంభం కానుంది.ఈ మేరకు క్యాంప్ ఆఫీసర్ బి. నారాయణ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.మొదటి విడతలో భాగంగా ఆంగ్లము, తెలుగు, హిందీ, గణితము,రాజనీతి శాస్త్రం వంటి ప్రధాన సబ్జెక్టుల మూల్యాంకనం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు తమ కళాశాల లాగిన్ ద్వారా అపాయింట్మెంట్ ఆర్డర్లను డౌన్లోడ్ చేసుకోవాలని,సంబంధిత ప్రిన్సిపాల్ నుండి రిలీవింగ్ ఆర్డర్ తీసుకొని ఆదివారం ఉదయం 10 గంటలకు మూల్యాంకన కేంద్రంలో రిపోర్ట్ చేయాలని సూచించారు.ఒకవేళ ఎగ్జామినర్ ఆర్డర్ లాగిన్లో లేని పక్షంలో వెంటనే క్యాంప్ ఆఫీసర్ను సంప్రదించాలని కోరారు.టీజీబీఐఈ నిబంధనల ప్రకారం మూల్యాంకన విధులకు ఎవరికీ మినహాయింపు ఉండదని,ఆర్డర్ వచ్చిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా విధుల్లో చేరాలని స్పష్టం చేశారు.విధులకు గైర్హాజరయ్యే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా బి.నారాయణ హెచ్చరించారు.

# యూజీడీ టెండర్లపై మళ్లీ వివాదం

■ తక్కువ లెస్ పర్సెంటేజీలతో పనుల అప్పగింతపై ఆరోపణలు

■ విజిలెన్స్ విచారణ కొనసాగుతుండగానే బిల్లుల యత్నాలా?





గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) పనుల టెండర్ల వ్యవహారం మళ్లీ చర్చకు దారి తీసింది. ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్ (టీడీఎఫ్) నిధులతో చేపట్టిన ఈ పనుల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా టెండర్ల ప్రక్రియలో కాంట్రాక్టర్లు రింగ్‌గా మారి తక్కువ లెస్ పర్సెంటేజీలతో పనులు దక్కించుకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే అంశంపై ఇప్పటికే విజిలెన్స్ విచారణ కొనసాగుతుండగానే పనులను వేగవంతం చేసి బిల్లులు పొందేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. రామగుండం కార్పొరేషన్ పరిధిలో రూ.13.70 కోట్ల వ్యయంతో యూజీడీ పనులు చేపట్టేందుకు అధికారులు టెండర్లు పిలిచారు. ఈ పనులను మొత్తం ఏడు ప్యాకేజీలుగా విభజించి కాంట్రాక్టర్లకు అప్పగించారు. అయితే టెండర్లలో సాధారణంగా కనిపించే పోటీ ఈసారి కనిపించలేదని కార్పొరేటర్లు అంటున్నారు. కాంట్రాక్టర్లు పరస్పరం రింగ్‌గా ఏర్పడి 0.5 నుంచి 1.5 శాతం మాత్రమే లెస్ పర్సెంటేజీ చూపిస్తూ పనులు దక్కించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి టెండర్ల పారదర్శకతపై అనుమానాలు రేకెత్తిస్తోంది. ఈ వ్యవహారంపై గతంలోనే మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత-రాజు విజిలెన్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఆ ఫిర్యాదు ఆధారంగా విచారణ కొనసాగుతున్నప్పటికీ పనులు మాత్రం ఆగకుండా కొనసాగుతున్నాయని తెలుస్తోంది. విచారణ పూర్తికాకముందే పనులను త్వరితగతిన పూర్తి చేసి బిల్లులు పొందేందుకు కాంట్రాక్టర్లు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయంపై 41వ డివిజన్ సీపీఐ కార్పొరేటర్ మార్క్కాపురి సూర్య జిల్లా అదనపు కలెక్టర్ మరియు రామగుండం మున్సిపల్ కమిషనర్ జె.అరుణశ్రీకి ఫిర్యాదు చేశారు. టెండర్ల ప్రక్రియలో జరిగిన అనుమానాస్పద అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని, పనుల నాణ్యతను పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లు నాసిరకం పనులు చేస్తూ నాణ్యత ప్రమాణాలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ప్రత్యేకంగా యూజీడీ పనుల్లో ఆర్సీసీ పైపులు వినియోగించడం తప్పనిసరి అయినప్పటికీ కొన్ని చోట్ల మట్టి పైపులను ఉపయోగిస్తున్నారని కార్పొరేటర్లు చెబుతున్నారు. అలాగే డ్రైనేజీ చాంబర్లు కూడా నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా పనులు కొనసాగితే భవిష్యత్తులో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానిక ప్రజాప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. టీడీఎఫ్ నిధుల వినియోగంపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సీడీఎంఏ నిబంధనల ప్రకారం ఈ నిధులను ప్రధానంగా ఉద్యోగుల జీతభత్యాలు మరియు అత్యవసర అవసరాల కోసం వినియోగించాల్సి ఉంటుంది. అయితే భారీ యూజీడీ పనులకు ఈ నిధులను వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని కార్పొరేటర్లు అంటున్నారు. కొంతమంది అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఈ పనులను ప్యాకేజీలుగా విభజించి టెండర్లు నిర్వహించినట్లు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో పదవీ విరమణకు సమీపంలో ఉన్న ఒక ఇంజనీరింగ్ అధికారి కీలక పాత్ర పోషించారని కార్పొరేటర్ సూర్య ఆరోపించారు. టెండర్ల నుంచి పనుల అమలు వరకు ఆయన ప్రభావం కనిపిస్తోందని పేర్కొన్నారు. దీంతో మొత్తం వ్యవహారం మరింత వివాదాస్పదంగా మారింది. ఇదిలా ఉండగా కార్పొరేటర్లు చేసిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం కూడా అనుమానాలకు దారి తీస్తోంది. పనుల నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ విభాగంతో పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై మరియు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి యూజీడీ టెండర్ల వ్యవహారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో మళ్లీ చర్చకు దారి తీసింది. విజిలెన్స్ విచారణ ఫలితం ఏమవుతుందో, ఆరోపణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నదానిపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

# కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రలో బండి

⊙పలకరిస్తూ... పాదయాత్ర చేస్తూ..

⊙అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం

⊙జైశ్రీరామ్... జై భజరంగ్ బలి హోరు

⊙ఆలయానికి ఆలస్యంగా చేరుకున్న బండి సైన్యం

⊙8,30 కే ఆలయం మూసివేత

⊙అంజన్న ఆశీర్వాదానికి ఆలయం ముందు దర్శనం

మల్యాల/ప్రభాతవార్త:





కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేపట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర కుఅడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు, ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆశీర్వాదం తీసుకునేందుకు కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి ఉదయం బయలుదేరిన బండి కాషాయ సైన్యం జైశ్రీరామ్,,,, జై భజరంగ్ బలి డీజే పాటలు, జెండాలు చేత పట్టుకుని శనివారం రాత్రి 9 30 కి ఆలస్యంగా పాదయాత్ర కొండగట్టుకు చేరింది, గ్రామపంచాయతీ ,మున్సిపల్ ఎన్నికల సందర్భంగా విజయం సాధించాలని బండి సంజయ్ కొండగట్టు అంజన్న కు మొక్కు చెల్లించుకొని ఆశీర్వాదం తీసుకునేందుకు గానుగెలిచిన ప్రజాప్రతినిధులతో పార్టీ శ్రేణులతో చేపట్టిన ఈ కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్రకు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు, దారి పొడవునా పార్టీ శ్రేణులు, ప్రజలు మంగళ హారతులతో స్వాగతాలు పలికారు, అంతేకాకుండా, మార్గ మధ్యలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రజలు యాత్రలో ఉన్న బండి సంజయ్ కి అభివాదం చేయగా ఆయన నేరుగా వారి చేతిలో చేయి కలుపుతూ యాత్ర కొనసాగించారు, యాత్రలో సంజయ్ కుమార్ కేవలం వైట్ సాక్స్ వేసుకొని పాదయాత్రలో పాల్గొనగా, ఆయనను అనుసరిస్తూ అడుగులో అడుగు వేస్తూ, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా యాత్ర నిర్వహించారు, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సుల కోసం బయలుదేరిన బండి సైన్యం కరీంనగర్ నుండి కొండగట్టు వరకు సుమారు 40 కిలోమీటర్లు కాలినడకన బయలుదేరి ఉత్సాహంగా పాల్గొన్నారు, యాత్ర సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి బిజెపి నాయకులు కూడా పాల్గొని బండి సంజయ్ తో కలిసి పాదయాత్ర నిర్వహించగా ఇదే సందర్భంలో ఆయనను కలుస్తూ సన్మానాలతో ఫోటోలు దిగడం పలకరింపులతో పాదయాత్ర కొనసాగించారు, దీంతో కొండగట్టు ఆలయానికి చేరుకునే షెడ్యూల్ మారిపోయింది, దీనివల్ల అనుకున్న సమయానికి నాలుగు గంటల ఆలస్యంగా కొండగట్టుకు యాత్ర చేరుకుంది, దీంతో కొండగట్టులో ఆలయం 8:30 కి మూసి వేయగా, గంట ఆలస్యంగా చేరుకున్న బండి ఆలయం ముందు దర్శనం చేసుకుని పూజలు చేసుకున్నారు, కాగా, ఈ యాత్రలో హనుమాన్ చాలీసా పాటలతో చీకటి పడిన కూడా ఆధ్యాత్మిక తో ఉత్సాహంగా అంజన్న ఆలయం వైపు పాదయాత్ర సాగింది, దీంతో కొండగట్టు ఆలయ పరిసరాలన్నీ కాషాయ మయమయ్యాయి,

# ఇంటి పన్నుల వసూళ్లలో.. 100శాతం పూర్తి చేసి..

# రాష్ట్రంలో జమ్మికుంట మున్సిపాలిటీకి మొదటి స్థానం

◗కమిషనర్‌ను అభినందించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రంలో 133 మున్సిపాలిటీలలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ శుక్రవారం నాటికి ఆస్తిపన్నుల వసూళ్లలో నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసి రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచినట్లు జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, మేనేజర్ రాజిరెడ్డిలు తెలిపారు. రాష్ట్రంలోనే పెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణంలో అన్ని రకాల ఆస్తిపన్నులు 2025-26 సంవత్సరానికి గాను నూటికి నూరు శాతం వసూలు చేయడానికి ఈ నెల 31వరకు అవకాశం ఉన్నప్పటికి మున్సిపల్ సిబ్బంది సహాకారంతో వందశాతం పన్నులు వసూలు చేసి రాష్ట్రంలోనే మొదటివరసలో నిలవడం ఇది రెండోవ సారి. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో అన్ని వర్గాల ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపాలిటీ పాలకవర్గం, అన్ని స్థాయిలలోని సిబ్బంది ప్రణాళిక బద్దంగా సక్రమమైన మానిటరింగ్‌తో సమిష్టిగా అందరు కృషిచేసి నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేసినట్లు కమీషనర్ అయాజ్ వెల్లడించారు. ఇటీవల కొత్తగా మున్సిపాలిటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో జమ్మికుంట మున్సిపాలిటీ మొదటిస్థానంలో నిలవడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. నూరు శాతం పన్నుల వసూళ్లు చేసిన మున్సిపల్ సిబ్బందికి చైర్మన్ పేరు పేరున అందరికి ధన్యావాదాలు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ లాంటి ప్రభుత్వ బాధ్యత గల ఉద్యోగి జమ్మికుంట మున్సిపాలిటీలో ఉండడం పట్టణ ప్రజల అదృష్టమన్నారు. సంవత్సరం పొడవున కమీషనర్ మహ్మద్ అయాజ్ తన వృత్తి నిబద్దదతను సామాజిక బాధ్యతగా స్వీకరించి, ప్రజలకు పట్టణంలో కావాల్సిన వసతులు, వార్డులలో సంబంధించిన అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు చేసుకుంటూ ప్రజల మన్నలను పొందడం వల్లనే ఇలాంటి గొప్ప కార్యాలు సఫలికృతమవుతాయని అందులో భాగంగానే మున్సిపల్ సిబ్బంది అన్ని విధాల సహకరించడం వల్ల అనుకున్న లక్ష్యాన్ని సాధించడం జరిగిందని చైర్మన్ ప్రశాంత్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మున్సిపల్ అభివృద్ధిలో పాలు పంచుకున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు పట్టణ ప్రజలకు, పురప్రముఖులకు, మీడియా మిత్రులకు అందరికి ఈ సందర్భంగా చైర్మన్ ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వికాస్, జెఎఓ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఒల్లాల వాణిలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన

◗ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పట్టణంలోని 8వ వార్డు అశోక్ నగర్‌లో భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవతల ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, గ్రామాల్లో బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందిస్తాయని అన్నారు. భక్తి భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, శ్రీగిరి శ్రీనివాస్, 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు,గంగపుత్ర సంఘ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

✸ తొలిరోజు 99.91 శాతం హాజరు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లావ్యాప్తంగా శనివారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు అత్యంత ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు జరిగిన తెలుగు పేపర్1 పరీక్షకు జిల్లాలోని రెగ్యులర్ పరీక్షా కేంద్రాలలో మొత్తం 12,684 మంది విద్యార్థులకు గాను 12,673 మంది హాజరయ్యారు. కేవలం 11 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరు కావడంతో రెగ్యులర్ విద్యార్థుల హాజరు 99.91 శాతంగా నమోదైంది. అలాగే, సప్లమెంటరీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఒక పరీక్షా కేంద్రంలో 12 మందికి గాను అందరూ 100 శాతం హాజరయ్యారు. జిల్లా అదనపు కలెక్టర్!!రెండు పరీక్ష కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించగా రాష్ట్ర పరిశీలకులు ఏడు కేంద్రాలను, జిల్లా విద్యాధికారి ఆరు కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్ జిల్లావ్యాప్తంగా ఇరవై పరీక్షా కేంద్రాలను నిశితంగా పరిశీలించాయి.

## ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా పెరుమాండ్ల రంజిత్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఇల్లందకుంట మండల ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఇల్లందకుంట గ్రామానికి చెందిన పెరుమాండ్ల రంజిత్ ను ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. అదేవిదంగా గౌరవ అధ్యక్షునిగా ఆరేళ్ల రమేష్, ఉపాధ్యక్షునిగా కోడూరి చంద్రయ్య, కాసం ఇంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి గా చిట్ల వినీత శ్రీనివాస్, కార్యదర్శిగా కారట్లపెల్లి అక్షయ రాజు, వట్టేపెల్లి శరత్ చంద్ర, కోశాధికారిగా కనుకుల తిరుపతి రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పెరుమాండ్ల మొండయ్య, కన్నూరి ప్రవీణ్, ఇంగిలే లక్ష్మణ్, గడ్డి మహేష్, మ్యాడద తిరుపతి రెడ్డి లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రంజిత్ మాట్లాడుతూ ఉప సర్పంచ్ ల సమస్యల సమస్యల పట్ల కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలు వైద్య నిపుణుల సేవలను వినియోగించుకోవాలి: డిఎంహెచ్ఓ...

కమలాపూర్: ప్రభాత వార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్పెషలిస్ట్ వైద్య శిబిరాన్ని ఉప్పల్ సర్పంచ్ రమ నాగరాజు, ఉప సర్పంచ్ సిద్దార్థ, డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ,



స్పెషలిస్ట్ క్యాంప్స్, ప్రభుత్వం నిర్ణయం మేరకు, కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలో ఇప్పటి వరకు 7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 06/03/2026 నుండి నిర్వహించడం జరిగిందన్నారు. 1597 మందిని ఎంజీఎం హాస్పిటల్ నుండి వచ్చిన 6 గురు స్పెషలిస్ట్ లు పరీక్షి ంచారు. వీరిలో నుండి ఎంజీఎం, కు, జిఎంహెచ్ కు 132 మందిని తదుపరి వైద్యం కొరకు పంపడం జరిగిందన్నారు. సర్పంచ్ రమ నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చాలా మంచిది అని, ప్రజలు ఎవ్వరు ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా, ఉండాలని, ఒకవేళ వ్యాధులు ఉన్నట్లు పరీక్షల ద్వారా నిర్ధారణ అయితే ప్రభుత్వంమే వైద్య చేపిస్తుందని తెలిపారు. ఉపసర్పంచ్ సిద్దార్థ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు ఏ ప్రభుత్వం నిర్వహించినా ప్రజలు భాగస్వాములై సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, హాస్పిటల్ స్పెషలిస్ట్ లు, పిహెచ్సి, వైదులు, డాక్టర్ రేనుక, డాక్టర్ సంయుక్త, డాక్టర్ సర్వేశం, హెల్త్ సూపర్వైజర్ కనకలక్ష్మి ్ర, ప్రభాకర్, ఫార్మసిస్ట్ సుచరిత, స్టాఫ్ నర్స్ సరిత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ధర్మారం ప్రగతి నా ధ్యేయం... ..

### మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ధర్మారం ప్రగతి నా ధ్యేయమని జమ్మికుంట మున్సిపల్ ఛైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం 1వ, 2వ వార్డుల కౌన్సిలర్లు పోలు దివ్య, పోల్నేని శిల్ప ఆధ్వర్యంలో ప్రజాపాలన పట్టణ ప్రగతి



కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా అవసరాలు ప్రజల మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా వార్డులో ప్రతి వీధి లోని గల్లీలు తిరుగుతూ సమస్యలు గుర్తించారు. ముఖ్యంగా ధర్మారంలోని దుబ్బ మల్లన్న ఆలయానికి ప్రత్యేక రోడ్డు నిర్మాణం చేపట్టడం, నూతన డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాట్లు, సిసి రోడ్లు. మిషన్ భగీరథ పైప్ లైన్లు, నూతన కులాయి కనెక్షన్లు గురించి చర్చించడం జరిగింది. వార్డులో మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీలు క్లియర్ చేయించారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు. రోడ్లను శుభ్రపరచడం, బ్లీచింగ్ వేయించడం, పైప్ లైన్ మరమ్మతులు చేయించడం. వంటి కార్యక్రమాలుఈరోజు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, ఒకటవ రెండవ వార్డ్ కౌన్సిలర్లు పోలు దివ్య బిక్షపతి, పోల్నేని శిల్ప వేణు రావు, ధర్మారం మాజి సర్పంచ్ లు పైడిపెల్లి ఆంజనేయులు, పోలు రాజయ్య, పాత సత్యం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఫజలుల్ రహమాన్, ముస్తఫా, కిరణ్ రావు మున్సిపల్ సిబ్బంది వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మొదలైన పదవ తరగతి పరీక్షలు

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం హుజూరాబాద్ డివిజన్ లో మొదటిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. హుజూరాబాద్ పట్టణంలో 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థుల కోసం జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండలంలోని చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు హుజూరాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ అన్నారు. మొత్తం 821 విద్యార్థులకి గాను 819 మంది పరీక్షకి హాజరు అయ్యారు. ఇద్దరు గైర్హాజరు అయ్యారని ఆయన అన్నారు. చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 230 మంది, హుజూరాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 220 కి గాను 219 మంది, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 200 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 171 కి గాను 170 మంది హాజరైనట్లు అని తెలిపారు. పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరగడం కోసం పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.



## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు జమ్మికుంట మండలం కొత్తపల్లిలోని స్పందన అనాథ ఆశ్రమంలోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం అనాథ పిల్లలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ నాయకులు పల్లె మహేష్ గౌడ్ మాట్లాడుతూ... జనం కోసం జనసేన పార్టీని ప్రియతమా నేత పవన్ కళ్యాణ్ ఏర్పాటు చేసి నేటికి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామని అన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం జనసేన అధినేత పని చేస్తున్నారని, ఆయన చూపిన మార్గంలో నడుస్తున్నామని, మార్పు జనసేన తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ప్రవీణ్, మహేష్, దేవి శ్రీనివాస్, శివాజీ, అజయ్, సంతోష్, అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 16న హైస్కూల్ గ్రౌండ్ లో స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 16వ తేదిన స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక కోసం సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు హుజూరాబాద్ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అన్నారు. శనివారం హుజూరాబాద్ ఎంఆర్సి లో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ విద్యా సంవత్సరంలో మూడవ తరగతి చదువుతున్న బాల, బాలికలు స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కి అర్హులు అని, వారు సెప్టెంబరు 1, 2017 నుండి 31/8/2018 మధ్య జన్మించి ఉండాలని అన్నారు. స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ కోసం 16న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వారికి క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వారు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని 16న హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో మండల ఎస్జిఎఫ్ సెక్రటరీ చిరుత శ్రీనివాస్, కె. రేణుక, డి. సత్యానందం, టి. భాగ్యలక్ష్మి, ఎస్. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## రైతులు కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలుకూలడం తధ్యం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

రైతులు కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలడం ఖాయమని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోక పోవడంతో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, దాన్ని నిరసిస్తూ రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతు నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డి నిరవధిక నిరాహార దీక్ష హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం చేపట్టారు. అంతకు ముందు హుజూరాబాద్ డివిజన్ లోని హుజూరాబాద్, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, శంకరపట్నం తదితర మండలాల నుంచి హుజూరాబాద్ బస్ డిపో క్రాస్ రోడ్డు నుండి ఎడ్ల బండి పై అంబేద్కర్ చౌరస్తా వరకు డప్పు చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు, ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా లాంటి అనేక హామీలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటుతున్న ఇప్పటి వరకు ఏ ఒక్క వాగ్దానం కూడా సక్రమంగా నిర్వర్తించలేకపోయిందన్నారు. ఏ సమస్య అయినా గురించి మాట్లాడాల్సి వచ్చిన గత ప్రభుత్వం పొరపాటు చేసిందని చెప్పడం తప్ప ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో... ఏం చేసిందో చెప్పే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రైతు భరోసా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్కసారి తప్ప మిగతా సమయాల్లో రైతులకు ఇవ్వకుండా చేతులెత్తేసిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెప్తుందని కానీ రైతులకు మాత్రం రుణమాఫీ పూర్తిగా జరగలేదని అన్నారు. ఒకవైపు ఎరువుల కొరత.... మరోకవైపు మద్దతు ధర... లేకపోవడం జరుగుతుందన్నారు. ఎరువుల కొనుగోలుకు యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల విషయంలో చేసిన తప్పులు తెలుసుకొని రైతును ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం... ఎద్దు ఏడ్చిన రాజ్యం... ప్రపంచంలో ఎక్కడ నిలబడలేదని అన్నారు. రైతును నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాలు కూలిపోక తప్పదని వారు హెచ్చరించారు. రైతుల కోసం... రైతు ప్రయోజనాల కోసం... నిరవధిక నిరాహార దీక్షకు చేపట్టిన ముచ్చ సమ్మిరెడ్డిని అభినందించారు. సమ్మిరెడ్డి దీక్షను చూసిన ప్రభుత్వం కళ్ళు తెరుచుకొని చేసిన తప్పు దిద్దుకోవాలన్నారు. రాజకీయాలకతీతంగా వివిధ పార్టీల నాయకులు, రైతు సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, యువకులు దీక్షకు మద్దతుగా పాల్గొన్నారు. దీక్షకు మద్దతు ప్రకటించిన వారిలో ఉమ్మడి జిల్లా రెడ్డి జేఏసి అధ్యక్షుడు పెండ్యాల రాం రెడ్డి, బిసి గౌడ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెన్షన్ సంఘాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, రైతు మిత్ర ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహా రెడ్డి, కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, సంధి తిరుపతి రెడ్డి, కంకణాల సరోజన, రావుల భాస్కర్ రెడ్డి, పోరెడ్డి ఇంద్ర సేనా రెడ్డి, రెడ్డి సంపత్ రెడ్డి, కళకుంట్ల సత్యనారాయణ రావు, ఉమ్మెంతుల శ్యాం సుందర్ రెడ్డి, రవీందర్ రావు, మనోహర్ శర్మ, రమణా రెడ్డి, పోతారం భాస్కర్, వెంకటేశన్, యెన్నం కిషన్ రెడ్డి, అయిలేని మల్లిఖార్జున రెడ్డి, పోరెడ్డి శంతన్ రెడ్డి, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, ఏనుగు చొక్కా రెడ్డి, ఐత నాగరాజు, మహంకాళి రాజన్న, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



